RNI TGTEL/25/A1964

# తొలి ఆకాంక్ష

akankshanews.com

తెలుగు సంచలన దిన పత్రిక

## విలేకరులు కావలెను

తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ లో నిలువక వెలువెడుతున్న తొలి ఆకాంక్ష దినపత్రిక లో పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్స్, మండల వారీగా రిపోర్టర్స్ కావలెను. అనుభవం ఉన్న వారికి ప్రాముఖ్యత ఇవ్వబడును.

కాంటాక్ట్: 83338 18121, 81065 72956

PUBLISHED FROM: TELANGANA & ANDHRA PRADESH | సంపుటి: 01 | సంచిక: 02 | శనివారం, 09 ఆగష్టు, 2025 | ఎడిటర్: పెనగొండ సతీష్ | పేజీలు: 08 | వెల: 05/-

# వరద నివారణ, ట్రాఫిక్‌పై ప్రత్యేక ప్రణాళికలు



- పలు ప్రాంతాల్లో మల్టీ లెవెల్ పార్కింగ్ జోన్‌లు
- నగరంలో వరదలు, ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు కనుగొనాలని, మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టును వేగవంతం చేయాలని ఆయన సూచించారు.
- భవిష్యత్తులో వర్షాలు కురిసినా నీరు నిల్వ ఉండకుండా వందేళ్ల అవసరాలకు తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు.
- నగరంలోని పలు ప్రాంతాల్లో మల్టీ లెవల్ పార్కింగ్ జోన్‌లు ఏర్పాటు చేయాలన్నారు.
- సీఎం రేవంత్ కీలక ఆదేశాలు

భారీ వర్షాల వల్ల హైదరాబాద్ నగరం అతలాకుతలం కాకుండా ఉండేందుకు, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా వ్యవస్థలను ప్రక్షాళన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వాటి వల్ల తలెత్తిన ఇబ్బందులపై అధికారులతో అత్యవసర సమావేశం నిర్వహించిన ఆయన.. వరదలు, ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. వర్షాల వల్ల నగరంలో జనజీవనం అస్తవ్యస్తం కాకుండా ఉండేందుకు, ప్రత్యేకించి లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురికాకుండా పటిష్టమైన విధానం అవసరమని సీఎం అన్నారు. ఇందుకోసం మూసీ నది పునరుజ్జీవన ప్రాజెక్టును వేగవంతం చేయాలని ఆదేశించారు. 55 కిలోమీటర్ల మేర మూసీ నదిని పునరుద్ధరించడం ద్వారా నగరంలో ఏ ప్రాంతంలోనూ వరద నీరు నిలవకుండా చూడవచ్చని వివరించారు. నగరంలోని హుస్సేన్‌సాగర్, దుర్గం చెరువు, మీర్ ఆలం చెరువుతో పాటు అన్ని చెరువులు, కుంటలను కాలువల (నాలాలు) ద్వారా మూసీ నదికి అనుసంధానం చేయాలని చెప్పారు. వరద నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా నాలాలను వెడల్పు చేసే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. మూసీలో కాలుష్య సమస్యను నివారించేందుకు శుద్ధి చేసిన నీరు నిరంతరం ప్రవహించేలా శాశ్వత ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. వాతావరణ మార్పుల కారణంగా కొన్ని గంటల్లోనే సాధారణ వర్షపాతం కన్నా ఎక్కువ వర్షం కురుస్తున్న నేపథ్యంలో, ఇప్పుడున్న రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు 5 సెంటీమీటర్ల వర్షాన్ని కూడా తట్టుకునే స్థితిలో లేవని సీఎం తెలిపారు. భవిష్యత్తులో ఎంత వర్షం కురిసినా నగరంలో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా వందేళ్ల అవసరాలకు అనుగుణంగా కొత్త ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. వర్షాలు వచ్చినప్పుడు తీవ్రమయ్యే ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. పాత నగరంలోని రద్దీని తగ్గించేందుకు పెడిస్ట్రియల్ జోన్ ఏర్పాటు చేసి పార్కింగ్ సమస్యకు చెక్ పెట్టాలని సూచించారు. చార్మినార్, సాలార్ జంగ్ మ్యూజియం, హైకోర్టు, ఉస్మానియా ఆసుపత్రి వంటి ప్రాంతాల్లో మల్టీ లెవెల్ పార్కింగ్ జోన్‌లు నిర్మించేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని ఆదేశించారు. హైదరాబాద్‌ను వరదలు, ట్రాఫిక్ సమస్యల నుంచి కాపాడి, భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచే నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ నిర్ణయాలు తీసుకున్నట్లు తెలిపారు.



## మాజీ సైనికుడి భూ వివాదంపై విచారణ జరిపించండి

- ముఖ్యంగా అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి
- రెవెన్యూ శాఖలో ముఖ్య కార్యదర్శి స్థాయిలోనూ ఇందులో ప్రమేయం ఉందన్న ఆరోపణలు వెలువడుతున్నాయి
- 'ఫ్రీహోల్డ్ భూముల స్వాధీనం వంటి వివాదాస్పద ఘటనల పట్ల తీవ్ర ఆందోళన చెందిన విషయాన్ని లేఖలో రాశాను.

**విశాఖపట్నం**

మాజీ సైనికుడి భూ వివాదం, విశాఖలో ల్యాండ్ గ్రాబింగ్, రెవెన్యూ సంబంధిత భూములపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపించాలని కోరుతూ సీఎం చంద్రబాబుకు శాసనమండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ గురువారం లేఖ రాశారు. ఎండాడలో మాజీ సైనికుడి భూవివాదంపై విచారణ కోరుతూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రెవెన్యూ మంత్రికి సైతం ఆయన లేఖ రాశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ.. 'ఎండాడలో మాజీ సైనికుడి భూవివాదంపై విచారణ కోరుతూ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, రెవెన్యూ మంత్రికి సైతం ఆయన లేఖ రాశారు. 'ఫ్రీహోల్డ్ భూముల - మిగతా3లో

# అన్నీ ఆయనే... అంతా ఆయనే

- టీడీపీలోకి అయినా..ఆ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చినా ఫ్యూచర్ లీడర్ లోకేశే.
- ఈ విషయంలో అందరికీ క్లారిటీ ఉంది. అందుకే ఇప్పటికే సొంత పార్టీ నేతలు ఆయన డిప్యూటీ సీఎం అని, సీఎం అని ఎలివేషన్ ఇస్తున్నారు
- బీజేపీ పెద్దలు కూడా ప్రయారిటీ ఇస్తున్నారు
- అయినా లోకేశ్ అవసరం లేని హడావుడి చేయట్లేదు.



**విజయవాడ**

లోకేశ్.. చంద్రబాబు వారసుడిగా పాలిటిక్స్‌లోకి ఎంట్రీ ఇచ్చిన ఆయన తనను తానూ లీడర్‌గా ప్రూవ్ చేసుకునే విషయంలో ఎక్కడా కాంప్రమైజ్ కావడం లేదు. ఏపీకి నిధులు రాబట్టే విషయంలోనైనా.. అపోజిషన్‌కు కౌంటర్ ఇవ్వడంలోనైనా..చివరికి ఏపీ, తెలంగాణ మధ్య ఉన్న వాటర్ ఇష్యూస్‌పై కూడా తన వెర్షన్ ఏంటో వినిపించి..ఆయన సెంట్రిక్‌గా చర్చ జరిగేలా చేశారు లోకేశ్.మామూలుగా అయితే పారిశ్రామిక వేత్తలతో భేటీ అయినా.. సింగపూర్ పర్యటనకు వెళ్లి పెట్టుబడులు తెచ్చినా సీఎం చంద్రబాబు మీడియా ముందుకు వచ్చి..ఎన్ని పెట్టుబడులు తెచ్చామో..ఎక్కడెక్కడ - మిగతా3లో

## అమెరికాకు షాకిచ్చిన భారత్

- ఆయుధ కొనుగోలు ఒప్పందాలకు తాత్కాలికంగా బ్రేక్
- డొనాల్డ్ ట్రంప్ అదనంగా 25 శాతం సుంకాలను విధించడంతో ప్రతిగా ఈ నిర్ణయం
- తాజా పరిణామాలతో ఇరుదేశాల మధ్య సంబంధాలు గత కొన్ని దశాబ్దాల్లో ఎన్నడూ లేనంత కనిష్ఠ స్థాయికి పడిపోయాయి

## 14 మంది ఎస్పీఎస్ అధికారులకు ఐపీఎస్‌లుగా పదోన్నతి




**అమరావతి**

కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ పోలీసు శాఖకు చెందిన 14 మందికి ఐపీఎస్‌లుగా పదోన్నతులు కల్పిస్తూ..కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఐపీఎస్‌లుగా ఎన్నికైనా అభ్యర్థులు ఒక సంవత్సరం పాటు ప్రొబేషన్‌లో ఉండాలని సూచించింది. యూపీఎస్సీ ఛైర్మన్ అధ్యక్షతన పదోన్నతి కమిటీ పదోన్నతులకు ఆమోదం తెలిపింది. 2010 గ్రూప్-1 బ్యాచ్‌కు చెందిన చౌడేశ్వరి, లక్ష్మీనారాయణ, ఈశ్వర్‌రావు, హిమావతి, లావణ్య లక్ష్మి, వెంకటరత్నం, లత మాధురి, సురేష్ బాబు, కరీముల్లా షరీఫ్, సత్తిబాబు, సుప్రజ, కృష్ణ ప్రసన్న, శ్రీనివాస్, కె.శ్రీనివాస్‌లకు కన్ఫర్డ్ ఐపీఎస్‌లుగా పదోన్నతి ఇచ్చింది. దీనికి సంబంధించిన అధికారిక గెజిట్ నోటిఫికేషన్‌ను ఇవాళ కమిటీ విడుదల చేసింది.

# సంపాదకీయం

## విద్యావకాశాల కల్పనలో వివక్షా?

తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా, తన ప్రత్యేక భౌగోళిక, సాంస్కృతిక వారసత్వంతోపాటు, విద్యా దేవత శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి కొలువై ఉన్న పుణ్యభూమి. అయితే, దశాబ్దాలుగా ఈ ప్రాంతం ఉన్నత విద్యావకాశాల విషయంలో తీవ్ర నిర్లక్ష్యాన్ని ఎదుర్కొంటోంది. ఇది కేవలం ఒక ప్రాంతీయ సమస్యగా కాకుండా, సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధి, జ్ఞాన ఆధారిత సమాజ నిర్మాణం, ముఖ్యం గా ఏజెన్సీ ప్రాంతంలోని బడుగు, బలహీన వర్గాలు, ఆదివాసులు ఆత్మగౌరవానికి సంబంధించిన కీలక అంశంగా పరిగణించాలి. ఉన్నత విద్య అందుబాటులో లేకపోవడం వల్ల ఆదిలాబాద్ జిల్లా విద్యార్థులు, ముఖ్యంగా ఆదివాసీ, బిసి, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఉన్నత చదువులకోసం ఇతర జిల్లాలకు, నగరాలకు వెళ్లడం వారి కుటుంబాలపై తీవ్ర ఆర్థికభారాన్ని మోపుతోంది. ప్రయాణ ఖర్చులు, వసతి, ఇతర జీవన వ్యయాలు గ్రామీణ, పేదకుటుంబాలకు పెనుభారంగా మారి, చాలామంది విద్యార్థులు మధ్యలోనే చదువు మానేస్తున్నారు. నిర్మల్ జిల్లా పాలకుల నిర్లక్ష్యం వల్ల, ఉన్నత విద్య బడుగు బలహీన వర్గాలకు అందనంత దూరంలో కనుమరుగవుతోంది. ఇది కేవలం ఆర్థిక భారం మాత్రమే కాదు. ప్రతిభావంతులైన విద్యార్థులు ఇతర విశ్వవిద్యాలయాల్లో చేరడం వల్ల, వారి మేధస్సు, నైపుణ్యాలు స్థానిక అభివృద్ధికి కాకుండా ఇతర ప్రాంతాలకు ఉపయోగపడుతున్నాయి. ఇది జిల్లాకు ఉండాల్సిన మానవ వనరుల సంపదను కోల్పోవడానికి దారితీస్తోంది. ఉన్నత విద్యా సంస్థల లేమి పరిశోధన, ఆవిష్కరణలకు అడ్డుకట్ట వేస్తోంది. స్థానిక సమస్యల పరిష్కారానికి, వనరుల సద్వినియోగానికి అవసరమైన నూతన ఆలోచనలు, సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందడం లేదు. ముఖ్యంగా గిరిజన ప్రాంతాల ప్రత్యేకతలు, సంస్కృతి, భాష, జీవన విధానాలపై పరిశోధనలు జరగకపోవడం వల్ల అవి అంతరించిపోయే ప్రమాదం ఉంది. స్థానికంగా ఉన్నత విద్య లేకపోవడం వల్ల స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు తక్కువగా లభిస్తున్నాయి. ఇది నిరుద్యోగానికి, యువతలో అసంతృప్తికి దారితీస్తోంది. ఆదివాసీ, బహుజన యువతకు విద్య ద్వారా లభించాల్సిన అవకాశాలు దూరమవుతున్నాయి. రాష్ట్రంలోనే కొన్నిప్రాంతాలు విద్యాపరంగా అభివృద్ధి చెందుతుండగా, ఆదిలాబాద్ వంటి జిల్లాలు వెనుకబడిపోవడం ప్రాంతీయ అసమానతలను పెంచుతోంది. ఇది బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవానికి భంగం కలిగిస్తోంది. ఒక విశ్వవిద్యాలయం కేవలం విద్యను అందించే కేంద్రం మాత్రమే కాదు. అది జ్ఞాన ఉత్పత్తి కేంద్రంటి పరిశోధనలు, కొత్త ఆలోచనల ద్వారా జ్ఞానాన్ని ఉత్పత్తి చేస్తుంది. ఆధునిక అవసరాలకు తగిన నైపుణ్యాలను విద్యార్థులకు అందిస్తుంది. ఇది ప్రాంతీయ అభివృద్ధికి ఊతమిస్తుందిటి స్థానిక ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహిస్తుంది, ఉద్యోగాలను సృష్టిస్తుంది. ముఖ్యంగా గిరిజన యువతకు స్థానికంగా నైపుణ్యాలను పెంపొందించుకునే అవకాశం కల్పిస్తుంది. విశ్వవిద్యాలయం సామాజిక చైతన్యాన్ని పెంచుతుందిటి చర్చలు, మేధోమథనంద్వారా సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తుంది. ఇది సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షిస్తుందిటి స్థానిక గిరిజన కళలు, సంస్కృతి, భాష, చరిత్రపై పరిశోధనలు చేసి వాటిని పరిరక్షిస్తుంది. ఇది వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటుతుంది. గిరిజన విద్యార్థులు తమ సొంత సంస్కృతి, చరిత్రను అధ్యయనం చేయడానికి, తమ సొంత భవిష్యత్ తరాలకు అందించడానికి ఈ విశ్వవిద్యాలయం ఒక వేదిక అవుతుంది. ఆదిలాబాద్ జిల్లాకు విశ్వవిద్యాలయం అనే డిమాండ్ నేటిది కాదు, దశాబ్దాలుగా ఇది ఒక ఆకాంక్షగా కొనసాగుతోంది. 2009లో అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి నిర్మల్ పీజీ కళాశాలను శ్రీజ్ఞాన సరస్వతీ విశ్వవిద్యాలయంగా ఉన్నతీకరించడానికి నిధులు మంజూరు చేయడం ఒక చారిత్రాత్మక నిర్ణయం. అయితే, దురదృష్టవశాత్తు, ఆయన అకాల మరణం, తదనంతర స్వార్థ రాజకీయాలు ఈ ఆశలను అడియాశలు చేశాయి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత, ఈ డిమాండ్ మళ్లీ తెరపైకి వచ్చింది. అయితే, స్థానిక నాయకుల ఒత్తిడితో స్థలం మార్చడం, ఆపై యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం వల్ల ప్రతిపాదన వెనక్కి పంపబడింది. ఇది కేవలం నిర్లక్ష్యం మాత్రమే కాదు, స్థానిక ప్రజల ఆకాంక్షలను రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం. పదేళ్లకాలంలో రాష్ట్రంలో కొత్త జిల్లాలు ఏర్పడినా, ఒక్క ప్రభుత్వ విశ్వవిద్యాలయం కూడా ఏర్పాటు కాకపోవడం ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రశ్నార్థకం చేస్తోంది. ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆదిలాబాద్ జిల్లా పర్యటనల్లో విశ్వవిద్యాలయం ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులకు ఆదేశాలు జారీచేయడం ఆశలు రేకెత్తించాయి. అయితే, ఖమ్మం లో మైనింగ్ కళాశాలను విశ్వవిద్యాలయంగా ఉన్నతీకరించే ప్రక్రియ వేగంగా జరుగుతుండగా, ఆదిలాబాద్ విషయంలో జాప్యం జరగడం జిల్లాపట్ల కొనసాగుతున్న వివక్షను, బహుజనుల అభివృద్ధిని అడ్డుకుంటున్న పాలకుల వైఖరిని స్పష్టం చేస్తోంది. నిర్మల్ పట్టణంలోని ప్రస్తుత పిజి కళాశాల భవనాలు, 25 ఎకరాల అందుబాటులో ఉన్న స్థలం నూతన విశ్వవిద్యాలయానికి అనుకూలమైన ప్రదేశం. ఇది మౌలిక సదుపాయాల కల్పనకు తక్కువ సమయం, వ్యయం తీసుకుంటుంది. శ్రీ జ్ఞాన సరస్వతీ విశ్వవిద్యాలయం కేవలం ఒక విద్యా సంస్థ కాదు, అది ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ప్రజల, ముఖ్యంగా గిరిజనుల, బడుగు బలహీనవర్గాల ఆత్మగౌరవానికి, భవిష్యత్తుకు ప్రతీక. ఈ ప్రాంత ప్రజల దశాబ్దాల ఆకాంక్షను నెరవేర్చడానికి ప్రభుత్వం తక్షణమే స్పందించాలి. లేనిపక్షంలో శ్రీజ్ఞాన సరస్వతీ విశ్వవిద్యాలయ సాధన సమితి ఆధ్వర్యంలో విద్యార్థులు, నిరుద్యోగులు, మేధావులు, ఉద్యోగులు, విపక్ష నాయకులతో కలిసి జిల్లావ్యాప్తంగా ఉద్యమాన్ని తీవ్రతరం చేయడం అనివార్యం. గిరిజనుల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటే విధంగా ఈ ఉద్యమం సాగుతుంది. మంజూరు జరిగి, నిధులు విడుదలై, పనులు ప్రారంభమై, విశ్వవిద్యాలయం ఏర్పడే వరకు ఈ పోరాటం కొనసాగుతుంది. ఈ పోరాటం ద్వారా, ఆదిలాబాద్ జిల్లా ప్రజలు తమ భవిష్యత్తును తామే రాసుకోవడానికి, జ్ఞాన ఆధారిత సమాజ నిర్మాణంలో, ఆదివాసీల, బహుజనుల అభివృద్ధిలో భాగస్వామ్యం కావడానికి సంకల్పించారు. ప్రభుత్వం ఈ ఆకాంక్షను గుర్తించి తక్షణమే చర్యలు తీసుకుంటుందా, లేక ఈ ఉద్యమం మరింత తీవ్రరూపం దాలుస్తుందా అనేది కాలమే నిర్ణయిస్తుంది.

# భారత మజ్దూర్ సంఘ్ వ్యవస్థాపకం దేశీయ కార్మిక శక్తి సంఘటితం

జూలై 23వ తేదీ భారత కార్మిక ఉద్యమ చరిత్రలో ఒక మైలురాయి. ఈ రోజే 1955లో ఢిల్లీలో డాక్టర్ దత్తోపంత్ ఠేంగడీ ఆధ్వర్యంలో భారత మజ్దూర్ సంఘ్ స్థాపించ బడింది. సంఘం స్థాపనకు ప్రధాన ప్రేరకులు దత్తోపంత్ ఠేంగడి. ఆయన ఒక గొప్ప తత్త్వవేత్త, సంఘ్ సిద్ధాంత వేత్త మాత్రమే కాక, దేశ భవిష్యత్తును కార్మికుల ద్వారా మలిచేందుకు కృషి చేసిన దార్శనికుడు. ఆయన నేతృత్వంలో జూలై 23, 1955న భోపాల్‌లో భారత మజ్దూర్ సంఘ్ కు శ్రీకారం చుట్ట బడింది. ఇది దేశీయ ఆర్థిక వ్యవస్థ, స్వదేశీ పరిశ్రమల ఎదుగుదలకు కేంద్ర బిందువుగా రూపుదిద్దుకుంది. స్వతంత్ర భారతంలో కార్మిక ఉద్యమాలు ఎక్కువగా కమ్యూనిస్టు భావజాలం ఆధారంగా కొనసాగుతున్న నేపథ్యంలో, పూర్తిగా భిన్నమైన దృక్కోణంతో – దేశభక్తి, ధర్మపరమైన శ్రామిక న్యాయ బద్ధత, ఆధ్యాత్మికతతో కూడిన దిశానిర్దేశం చేయడమే లక్ష్యంగా స్థాపించ బడింది. హిందూ ధార్మిక పంథాలకు లోనైన సామాజిక దృక్కోణంతో కూడిన బీఎంఎస్ ఒక ప్రత్యామ్నాయ కార్మిక ఉద్యమంగా ప్రారంభమైంది. డాక్టర్ ఠేంగడీ, బీజేపీ, ఆరెస్సెస్ సంస్థాగత అనుబంధంతో ఉన్నప్పటికీ, బీఎంఎస్‌ను రాజకీయాలకు అతీతంగా, స్వతంత్రంగా నడిపించాడు. బీఎంఎస్ కేవలం పారిశ్రామిక కార్మికులకే కాదు, వ్యవసాయ కూలీలు, అంగన్ వాడీ కార్యకర్తలు, గిరిజన శ్రామికులు, నిరుద్యోగ యువత, అసంఘటిత రంగ ఉద్యోగులు, ప్రభుత్వం మరియు ప్రైవేటు రంగాల కార్మికుల వరకు విస్తరించిన ఒక సమగ్ర శ్రామిక వేదికగా ఎదిగింది. ఇది ఏ రాజకీయ పార్టీకీ అనుబంధంగా లేదు. ఇది రాజకీయాలకు దూరంగా ఉంటూ, స్వేచ్ఛతో పని చేసే అతిపెద్ద స్వతంత్ర కార్మిక సంఘంగా గుర్తింపు పొందింది. అనేక సందర్భాల్లో నియంత్రిత సంస్కరణలు, మోదీ ప్రభుత్వ కార్మిక కోడ్ బిల్లులపై విమర్శలు, కార్మిక హక్కుల పరిరక్షణలో పోరాట ధోరణి – బి ఎం ఎస్ కార్యకలాపాల్లో స్పష్టంగా కనిపిస్తుంది. ఉద్యోగ భద్రత, కనీస వేతనం, మహిళా కార్మికుల రక్షణ, అసంఘటిత రంగ అభివృద్ధి తదితర అంశాలలో ఈ సంఘం సుదీర్ఘ కాలంగా పోరాడుతోంది. దేశవ్యాప్తంగా ఒకటిన్నర కోట్ల పైగా సభ్యత్వం కలిగి ఉన్న సంఘం – వ్యవసాయ కార్మికులు, ఆటో, ట్రాన్స్‌పోర్ట్, మైనింగ్, ఫ్యాక్టరీలు, ప్రభుత్వ ఉద్యోగులు, నిర్మాణ రంగ కార్మికులు వంటి అనేక వర్గాలలో శ్రామికుల ఆకాంక్షలకు ప్రతినిధిగా నిలుస్తోంది. భారత మజ్దూర్ సంఘ్ వ్యాపకత గణాంక పరంగా పరిశీలిస్తే, 2024 నాటికి ఇది 1.71 కోట్ల మంది సభ్యులతో దేశంలోనే అతిపెద్ద కార్మిక సంఘంగా నిలిచింది. ఇది దేశం లోని అన్ని రాష్ట్రాల్లో విస్తరించి, పదివేలకు పైగా యూనియన్లను కలిగి ఉంది. నేషనల్ ట్రేడ్ యూనియన్ ఇంటర్ ఫెడరేషన్‌లో ఇది అనుబంధ సభ్య సంఘంగా ఉన్నప్పటికీ, అంతర్జాతీయ కార్మిక సంఘటితాలుగా పేరుగాంచిన వామపక్ష ప్రభావిత సంఘాల కన్నా భిన్నమైన మార్గాన్ని అనుసరించింది. స్వదేశీ ఆర్థిక దృక్కోణం, శ్రామికుడికి మానవ గౌరవం, కుటుంబ విలువలు, ఆధ్యాత్మికత మీద ఆధారపడిన సంఘర్షణాత్మక కార్యక్రమాలు బీఎంఎస్ ప్రత్యేకతగా నిలిచాయి. బీఎంఎస్ కార్యకలాపాల పూర్వాపరాలు విశ్లేషిస్తే, ఇది 1970లలో ఎమర్జెన్సీ సమయంలో వ్యతిరేక స్వరంగా నిలబడిన ఘట్టం ముఖ్యమైనది. కార్మిక హక్కులను కాదని పెట్టే ప్రభుత్వ విధానాలపై నిరంతరం పోరాట ధోరణితో స్పందించింది. 1991 తర్వాత నూతన ఆర్థిక విధానాలపై తీవ్రంగా విమర్శలు చేసింది. లైబరలైజేషన్, ప్రైవటైజేషన్, గ్లోబలైజేషన్ అనే ఎల్ పి జి విధానాలు దేశీయ పరిశ్రమలను నాశనం చేస్తున్నాయని, అసంఘటిత రంగాల ఉద్యోగులను అసురక్షిత స్థితి లోకి నెట్టుతున్నాయని బీఎంఎస్ స్పష్టంగా నిరసన తెలియ జేసింది. అప్పటి నుండి నేటి వరకు కార్మికుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వాలతో చర్చలు జరిపే, అప్పుడప్పుడు ఆందోళనలకు దిగే బీఎంఎస్ తన ప్రజాస్వామిక పోరాట పద్ధతిని నిరంతరంగా ప్రదర్శిస్తోంది. డాక్టర్ దత్తోపంత్ ఠేంగడీ రచనలు, ఆలోచనలు, 'శ్రామిక సమాజ్' సిద్ధాంతం ఆధారంగా బీఎంఎస్ మౌలిక సిద్ధాంతాలు ఏర్పడ్డాయి. ఆయన చెప్పిన 'రాష్ట్రాధిష్ఠిత ఉద్యమం కాదు – సమాజాధిష్ఠిత ఉద్యమం కావాలి' అనే వాఖ్యానికి అనుగుణంగా బీఎంఎస్ కార్యాచరణ సాగింది. కార్మికుడికి కేవలం జీతం, ఉద్యోగ భద్రత కల్పించడమే కాదు %–% అతడి ఆత్మ గౌరవాన్ని, కుటుంబ స్థిరతను, సామాజిక విలువలను కాపాడటం కూడా ముఖ్యమన్నది బీఎంఎస్ సిద్ధాంతం. బీఎంఎస్ కార్యచరణలో భాగంగా కార్మికులకు అవగాహన శిబిరాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాలు, న్యాయ సహాయం వంటి అనేక రంగాల్లో విస్తరించిన సేవలు అందిస్తున్నది. ప్రతి సంవత్సరం జూలై 23న నిర్వహించే వ్యవస్థాపక దినోత్సవం ద్వారా బీఎంఎస్ తన చరిత్రను స్మరించుకుంటూ, సంస్థ స్థాపకుని త్యాగాలను గుర్తు చేసుకుంటూ శ్రామిక శక్తికి నూతన ఉత్సాహాన్ని పంచుతుంది. ఆ రోజు దేశ వ్యాప్తంగా కార్యాలయాల్లో పతాక ఆవిష్కరణ, శ్రద్ధాంజలి సభలు, ఉపన్యాసాలు, ప్రదర్శనలు నిర్వహిస్తారు. ఇది కేవలం ఒక సంఘటనా కార్యక్రమం మాత్రమే కాకుండా శ్రామిక చైతన్యానికి నూతన సంకేతంగా మారింది. బీఎంఎస్ కేవలం గత ఘట్టాలను గర్వంగా చెప్పుకునే ఉద్యమంగా కాదు – ప్రస్తుతం పెరుగుతున్న కార్మిక విపత్తులను గమనించి, నిరంతరం స్పందించే ఒక శక్తివంతమైన శ్రామిక వేదిక. నూతన కార్మిక కోడ్ చట్టాలు, ఇ ఎస్ ఐ, ఇ పి ఎఫ్, ఉచిత ఆరోగ్య సేవలు, కనీస వేతనాలు, పింఛన్ విధానాల మార్పుల్లో బీఎంఎస్ జోక్యం ప్రత్యేకంగా నిలిచింది. కార్మికుల పక్షాన నిఖార్సయిన వాదనలు చేస్తూ, ప్రభుత్వాలను ఒప్పించి అనేక రకాల ప్రయోజనాలు సాధించింది. ఈ నేపథ్యంలో బీఎంఎస్ స్థాపన దినోత్సవం అంటే కేవలం ఒక జ్ఞాపకార్థ దినమే కాదు – అది శ్రమ జీవుల గౌరవానికి, నవమాజ నిర్మాణానికి, శ్రామికుల హక్కుల పరిరక్షణకు అంకితమైన ఉద్యమ ఆవిర్భావ దినం. శ్రమించే వాడు సృష్టికర్త అనే తత్త్వంతో దేశాభివృద్ధికి దోహదపడే ప్రతి కార్మికుని శక్తిని మేల్కొలిపే శక్తిగా బీఎంఎస్ ఉద్యమం నిలుస్తోంది. ఇది నిజంగా శ్రామిక సమాజానికి ఒక సాంస్కృతిక ప్రేరణా శక్తిగా మారిన సంఘటిత పథం.


రామ కిష్టయ్య సంగన భట్ల...

# గత తరాల తీపి గుర్తులు రేడియో



ఒకనాడు రేడియో అనేది గోడకు వేలాడే గడియారంలా ప్రతి ఇంట్లో తప్పనిసరిగా ఉండేది. అది కేవలం ఓ సమాచార సాధనం కాదు... అది ప్రతి ఇంటికి ఓ సభ్యుడు, ప్రతి మనసుకు ఓ మిత్రుడు, ప్రతి ఉదయానికి ఓ ఆరాధన. రేడియో అంటే ఓ గొంతు మాత్రమే కాదు – అది ఓ ఊపిరి, ఓ అనుబంధం. పల్లె నుంచి పట్టణం దాకా, బాల్యం నుంచి వృద్ధాప్యం వరకు, ప్రతి వయస్సు వారికీ రేడియో ఒక్క అనుభూతి. ఆ అనుభూతిని మాటల్లో తేలికగా చెప్పలేం. అది ఒక తేట గీతంలా గుండె గదుల్లోనూ, నొప్పి నిండిన నిశ్శబ్దాల్లోనూ హత్తుకుంటూ ఉంటుంది. తెల్లవారిన వెంటనే ' ఆకాశవాణి" అనే శబ్దంతో ప్రారంభమయ్యే రేడియో స్వరం అది వినగానే మస్తిష్కం తేలిక పడేది. మునుపటి రోజుల్లో ఆ శబ్దం వినగానే ఇంటిలో ఉన్న వారంతా ఒక ప్రశాంత వాతావరణంలో తమ నిత్య పనులు ప్రారంభించేవారు. విందు వినోదాల వేదికగా, విజ్ఞాన వికాస మార్గంగా, ఆధ్యాత్మిక శాంతి సంకేతంగా ఈ మాధ్యమం ఆవిర్భవించింది. ప్రతి రోజు ఉదయం ఆరున్నర గంటల సమయంలో ప్రసారమయ్యే "సుప్రభాతం", "భక్తి రసార్చన", "వేద పారాయణం", "తిరుమల దర్శనం" వంటి కార్యక్రమాలు భక్తి భావంతో సజీవంగా మారేవి. ఆ స్వరాల తాకిడితో ఇంటి వాతావరణం పరిశుభ్ర మయిన అనుభూతి. పల్లె వాడల్లో , నగర వీధుల్లో ఆ స్వరాల పరిమళం వినిపించేది. ఉదయం "చక్కని మంచి మాట" అనే కార్యక్రమం ప్రసారమయ్యేది. మనోధైర్యం, జీవన సత్యాలు, నైతిక విలువల్ని స్పృశించే ఆ స్వల్ప ప్రసంగాలు గుండెకు ఓ వెలుగు. ఒక్కొక్క మాట ఒక్కొక్క జీవన సూక్తిలా మారేది. ఆ తరువాత "ఉదయ వాణి" అనే ముఖ్యమైన కార్యక్రమం – ఇందులో వార్తలు, రైతుల సమాచారం, మార్కెట్ ధరలు, ఆరోగ్య సలహాలు, జానపద గీతాలు, ప్రజలకు ఉపయోగపడే అంశాలు వినిపించేవి. దీనివల్ల ప్రభుత్వం చెప్పేది నేరుగా ప్రజల చెవుల్లోకి వెళ్లేది. ఇది నిజంగా ప్రజాస్వామ్యాన్ని బలపరిచే శ్రవణ వేదిక. ఆదివారం ఉదయాలు మరింత ప్రత్యేకమైనవి. "వినోద వీణ", "ఆనంద సందేశం", "అనురాగ గీతాలు", "జానపద పరిమళం", "భక్తి మంజరి", "ఆరోగ్య భారత్" వంటి కార్యక్రమాలు కుటుంబ సమేతంగా విందులా వినేలా చేసేవి. రేడియో చుట్టూ కూర్చుని తిండి తింటూ వినడం ఒక పండుగ అనుభూతి. ముఖ్యంగా "ఆనంద సందేశం" కార్యక్రమంలో ప్రముఖులు తమ సందేశాలను అందిస్తూ, పాటల ఎంపికతో శ్రోతల హృదయాలను అలరించేది. సాయంత్రాలు, రాత్రిళ్లకు "చిత్ర లహరి", "సినిమా గాసిప్", "వినోదాల వనమాలి", "సంగీత సరితా", "రసరంజని" వంటివి సంగీత ప్రియులకు ఊహకు అందని ఆనందాన్ని ఇచ్చేవి. పాటల మధ్య వ్యాఖ్యాత గళం వినడం కూడా పాటలకంటే మించి మధురంగా అనిపించేది."సంగీత సరితా" అనే కార్యక్రమం ద్వారా శాస్త్రీయ సంగీతానికి అనుబంధంగా రాగాలు, తాళాలు, కళాకారుల పరిచయాలు వినిపించేవి. "హరిదాసుల పద్యాలాపన", "భగవద్గీత ప్రవచనాలు", "వేదార్థ సందేశం" వంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు తెల్లవారుఝామున మనసును చల్లార్చేవి. అంతే కాదు, "పల్లె బాట" అనే గ్రామీణ అభివృద్ధి కార్యక్రమం పల్లె ప్రజల సమస్యలు, పథకాలు, పరిష్కారాలను పరిచయం చేస్తూ, గ్రామ జీవితానికి ఓ భాష్యం లాగా వినిపించేది. వ్యవసాయం, నీటి నిర్వహణ, పేదరిక నిర్మూలన, పాడి పంటలు, బావ గారి కబుర్లు వంటి అంశాలను గ్రామీణ శ్రోతలకు చేరువ చేసింది.బాలానందం చిన్నారులకు కథలు, పద్యాలు, శ్లోకాలు, పాటల ద్వారా విజ్ఞానం అందించేది. చిన్నారుల గొంతుకలలో వచ్చే పద్యాలాపనలు మన గుండె తంతులను తాకేవి. "యువ వాణి" వయోజన యువతకు ఉపాధి అవకాశాలు, విద్యా విశేషాలు, జీవిత మార్గదర్శకాలను అందించేది. "ప్రశ్నోత్తర ప్రాంగణం" విద్యార్థుల చక్కటి ప్రయోజనాల కోసం రూపొందించ బడిన గొప్ప కార్యక్రమం. రాత్రిళ్ళకు "నలుగురితో కలసి" అనే ప్రజా సంబంధ కార్యక్రమం ప్రసారమయ్యేది. ప్రజల ఫోన్లు స్వీకరించి, అధికారుల సమక్షంలో వారి సమస్యలు చర్చించేవారు. ఇది ప్రజల సమస్యలు నేరుగా ప్రభుత్వానికి వినిపించే వేదికగా నిలిచింది.రేడియో నాటకాలు అంటే వినిపించే పాత్రల గొంతులనే కాక, మన ఊహాశక్తిని శ్రద్ధగా కదిలించే అనుభూతి. "పరమార్థ గురువు", "విచిత్ర వివాహం", "నవరసాల పల్లకీ", "కనకదుర్గ కథలు", "తెరపైకి మళ్లిన భూతం" వంటి శబ్ద నాటకాలు ఊహకు రెక్కలుగా మారి వినిపించేవి. ట్యూనింగ్ చేయడం, యాంటెన్నా తిప్పడం, రేడియో ట్యూబులు వేడెక్కినవా చూడడం, స్పీకర్ నుంచి వచ్చే ఓ స్వరం కోసం పరితపించడం – ఇవన్నీ ఒక తరం అనుభవించిన మధుర క్షణాలు. పల్లెలో తపాలా కార్యాలయం వద్ద, పంచాయతీ కార్యాలయం ఎదురుగా పెద్ద స్పీకర్ల ద్వారా ప్రసారాలు వినిపించేవి. అక్కడే ప్రజలు కూర్చుని వార్తలు వింటూ రాజకీయ చర్చలు జరుపుకునే వేదికగా మలుచుకునే వారు. టీ హోటల్స్ దగ్గర "ఆకాశవాణి వార్తలు" వినిపించేవి – అదే చర్చలకు కేంద్ర బిందువు. ఆకాశవాణి అనేది ఒక సాధారణ ప్రసార సంస్థ కాదు. అది సంస్కృతి ప్రసారిణి. అది తల్లి వాక్యం, తండ్రి ఆదేశం, స్నేహితుడి సరదా మాట, గురువు సందేశం అన్నీ కలిసిన గొంతుక. మన బాల్యాన్ని, కుటుంబాన్ని, సమాజాన్ని శ్రవణ పరంగా మలచిన అపురూప ఆణిముత్యం. ఈ డిజిటల్ యుగంలో పాడ్‌కాస్ట్‌లు, ఓటీపీలు వచ్చినా – " ఆకాశవాణి" అన్న వాక్యం వినిపించగానే గుండె కొట్టుకునే స్పందన ఇప్పటికీ ఉంటుంది. ఆ గళం వెనక ఉన్న నిబద్ధత, ఆ కార్యక్రమాల వెనక ఉన్న సామూహిక బాధ్యత, ఆ పాటల వెనక ఉన్న భావోద్వేగాలు – ఇవన్నీ కలిస్తే రేడియో అనుభవం దైవికంగా మారుతుంది. ఓ గళం కూడా మన జీవితాలను మార్చగలదని, ఓ శబ్ద తరంగం కూడా సమాజాన్ని స్పృశించగలదని ...గత తరం, నేటి తరాలకు చెబుతుండాలి. ఆకాశవాణి గళం – అది వినిపించిన ప్రతీసారి మన హృదయాల అలలపై తృప్తి గీతంలా ఊసులేస్తుంది. ఈ గళానికి, ఈ అనుబంధానికి, ఈ జ్ఞాపకానికి మన హృదయ పూర్వక కృతజ్ఞతలు.

# బ్రిటీష్ పాలకులకు సింహ స్వప్నం

భారత స్వాతంత్ర ఉద్యమంలో దేశమాత విముక్తి కోసం సాయుధ పోరాటం చేసి అమరుడైన వీరుడు చంద్రశేఖర్ ఆజాద్. భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్, పండిత్ రామ్ ప్రసాద్ బిస్మిల్, ఠాకూర్ రోషన్ సింగ్, ప్రేమ్ కిషన్ ఖన్నా, అష్ఫాకుల్లా ఖాన్‌ల సహచరుడిగా బ్రిటీషువారి గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన ఆజాద్ గర్వించదగ్గ అసహాయ శూరుడు, అసమాన వీరుడు. భగత్ సింగ్ మార్గ నిర్దేశకుడిగా పేరుగాంచిన ఆజాద్ పూర్తిపేరు చంద్రశేఖర సీతారామ్ తివారి. ఆయన "పండిత్‌జీ"గా కూడా పిలువ బడ్డాడు. 1857 తరువాత సాయుధ పోరాటం చేసిన వీరుల్లో మొట్టమొదటి వాడు, దేశ ప్రజల రక్షణ కోసం ధర్మ యుద్ధమే సరైనది గట్టిగా నమ్మినవాడు ఆజాద్. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని ఝాబువా జిల్లా, బాబ్రా గ్రామంలో పండిట్ సీతారామ్ తివారి, జగరానీ దేవీలకు 1906 జూలై 23వ తేదీన చంద్రశేఖర్ ఆజాద్ జన్మించాడు. ప్రాథమిక విద్యను సొంత గ్రామం లోనే పూర్తి చేసి, తర్వాత వారణాసిలో సంస్కృత పాఠశాలలో హయ్యర్ సెకండరీ విద్యను అభ్యసించాడు. ఆయన చిన్నప్పటి నుంచి హనుమాన్ భక్తుడిగా ఉండేవాడు. 1919 లో అమృత్‌సర్‌లో జరిగిన జలియన్ వాలాబాగ్ దుర్ఘటనతో తీవ్రంగా కలత చెందిన ఆజాద్.. ఆ తరువాత 1921లో మహాత్మా గాంధీ నడిపిన సహాయ నిరాకరణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాడు. ఈ ఉద్యమంలో పాల్గొన్న నేరానికి తన పదిహేనేళ్ల ప్రాయంలోనే అరెస్టయ్యాడు. విచారణ సందర్భంగా కోర్టులో ఆయనను విచారిస్తున్న బ్రిటిష్ న్యాయాధికారి ఖరేఘాట్‌కు ఆ బాలుడిచ్చిన సమాధానంతో మతి పోయింది. వాస్తవానికి తన పేరు 'ఆజాద్' అని, తన తండ్రి పేరును 'స్వతంత్రం', తన నివాసం 'జైలు' అని చెప్పాడు. "మతిపోయిన ఆ న్యాయాధికారి చిదిమితే పాలుగారే ముఖారవిందు డైన ఆ బాలుడిని చూస్తూ కూడా అధికార దర్పంతో '15 కొరడాల దెబ్బల' శిక్ష ప్రకటించాడు. నరరూప రాక్షసులు కొరడా ఝుళిపిస్తూ ఒక్కొక్క దెబ్బ కొడుతుంటే.. ఆ బాలుని శరీరమంతా రక్తసిక్తమై పోయింది. అయినా ఆ బాలుడు దెబ్బ పడినపుడు వందేమాతరం, భారత్‌మాతాకీ జై అంటున్నాడు. ఈ ధైర్యం చాలా గుర్తింపు తెచ్చిపెట్టింది. ఆ రోజు నుండి ఆయన పేరు 'చంద్ర శేఖర్ ఆజాద్' గా మారింది. "సహాయ నిరాకరణోద్యమం ఆజాద్‌లో దాగి ఉన్న విప్లవ వాదిని మేల్కొలిపింది. ఎలాగైనా సరే భారత దేశాన్ని బ్రిటీష్‌వారి కబంధ హస్తాల నుంచి విడిపించాల్సిందే నని ఆయన బలంగా నిశ్చయించు కున్నాడు. అనుకున్నదే తడవుగా ఆయన హిందూస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్‌ను స్థాపించాడు. భగత్ సింగ్, సుఖదేవ్, తదితరులకు మార్గ నిర్దేశకుడిగా మారి పోయాడు. ఆజాద్... 1926లో కకోరీ ట్రైన్ దోపిడీ, అదే సంవత్సరంలో వైశ్రాయి రైలును కాల్చి వేయడం, లాలా లజపతి రాయ్ మరణానికి కారణమైన బ్రిటిష్ వారిపై పగతీర్చు కోవడానికి 1928వ సంవత్సరంలో లాహోర్‌లో జె.పి. సాండర్స్‌ను కాల్చి వేయడం తదితర హింసాత్మక కార్యక్రమాల్లో పాలు పంచు కున్నాడు. ఒకానొక దశలో ఆజాద్ బ్రిటీష్ పోలీసులకు సింహస్వప్నంలా నిలిచారు. పోలీసుల హిట్‌లిస్ట్‌ను తయారు చేసుకున్న ఆయన వారిని చంపేదాకా వదిలి పెట్టలేదు. పదిహేనేళ్ల ప్రాయంలో అరెస్టయిన తరువాత బయటికి వచ్చి పోరాటంలో పాలు పంచుకున్న ఆజాద్... ఆ తరువాత తన మరణం దాకా కూడా ఒక్కసారి కూడా పోలీసులకు చిక్కలేదు. 1931, ఫిబ్రవరి 27వ తేదీన తన ఇద్దరు సహచరులను కలిసేందుకు అలహాబాదు లోని ఆల్ఫ్రెడ్ పార్క్‌కు చేరుకోగా, ఇన్ఫార్మర్లు ఇచ్చిన సమాచారం మేరకు బ్రిటీష్ పోలీసులు చుట్టు ముట్టారు. ఆజాద్‌ను లొంగిపోవాలంటూ హెచ్చరికలు చేశారు. అయినా కూడా మొక్కవోని ధైర్యంతో పోలీసులకు ఎదురు తిరిగాడు. వెంబడిస్తున్న పోలీసుల్లో ముగ్గురిని కాల్చి చంపాడు. ఐనా తరుముతూ వస్తున్న పోలీసులకు చిక్కే పరిస్థితి వచ్చింది. ఇక తుపాకీలో ఒకే ఒక్క బుల్లెట్ వుంది. దానితో వాళ్లను మట్టుబెట్ట లేనని తెలుసుకుని, బ్రిటిష్ వారి చేతిలో చనిపోవడం కంటే తనకు తానే ఆత్మత్యాగం చేసుకోవాలను కున్నాడు. వెంటనే తుపాకీని తన తలకు గురిపెట్టి కాల్చుకుని అమరడయ్యాడు. "నీలో ఉన్నది ఉప్పునీరా? అయితే నీకోసమే బతుకు. కాదూ ఉడుకు రక్తమంటావా? అయితే దేశం కోసం మరణించు. నీ దేహం నిప్పుకణాల కొలిమి అయితే అనుక్షణం నీ ప్రాణాన్ని సంఘానికి సమర్పించు. నీ గుండెకాయ పత్తికాయ అయితే భరత మాతను మరిచిపోయి నీ సుఖమే చూసుకో" – ఇలా రోమాలు నిక్కబొడుచుకునేలా పలికిన వీరుడు చంద్రశేఖర్ ఆజాద్. బతికుండగా బ్రిటీష్ వారు నన్ను పట్టుకోలేరు. వాళ్ళకు అంత దమ్ము లేదు. అని పదే పదే ఆజాద్ అంటుండేవాడు. "నా చావు నా చేతుల్లోనే ఉంది, శత్రువుల చేతుల్లో చావను" అంటూ చిన్ననాడు చేసిన శపథం నిజంచేస్తూ, పోలీసులకు చిక్కక, పిస్తోలుతో పేల్చుకుని స్వతంత్ర జీవిగా అస్తమించాడు. అజాద్ పోరాడిన తీరు భారతదేశ స్వాతంత్ర చరిత్రకే వన్నె తెచ్చిన ఘటన. భారతీయ యువతకు ఒక మహోజ్వల ప్రేరణ, అసమాన ఉదాహరణ. చివరిదాకా ఆజాద్‌ను ప్రాణాలతో పట్టుకోవాలని భావించిన బ్రిటీష్ పోలీసులు సాధ్యంకాక... ఆయన మృత దేహాన్ని స్వాధీనం చేసుకోవాల్సి వచ్చింది. ఆజాద్ ఆత్మత్యాగం ప్రజల్లో మరింత పట్టుదలను పెంచి, దేశభక్తిని రగిల్చింది. పోరాట పథం పట్టేలా ప్రోత్సహించింది. ఆజాద్ మరణించిన అలహాబాదు లోని ప్రయాగ్‌రాజ్ పార్కుకు చంద్రశేఖర్ ఆజాద్ పార్కుగా నామకరణం చేయ బడింది. మరణించే సమయంలో 'ఆజాద్' వద్ద ఉన్న పిస్టల్ అలహాబాద్ మ్యూజియంలో ప్రదర్శించ బడింది. 1988లో భారత ప్రభుత్వం చంద్రశేఖర్ ఆజాద్ ముఖచిత్రంతో తపాలా బిళ్ళను విడుదల చేసింది. 1965లో షహీద్ సినిమాతో ప్రారంభించి పలు భాషలలో ఎన్నో సినిమాలు నిర్మించ బడ్డాయి.

# పాడెపై తమ్ముడికి రాఖీ కట్టిన అక్క

– కూసుమంచి మండలం క్రిష్టాపురం గ్రామంలో విషాద ఘటన



ఖమ్మం(ఆకాంక్ష ప్రతినిధి): రాఖీ పౌర్ణమి పండుగ అంటే అక్కాచెల్లెళ్ళు, తమ్ముళ్ల బంధానికి ప్రతీక. కానీ ఈసారి రాఖీ పండుగ ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం క్రిష్టాపురం గ్రామంలో కన్నీటి సముద్రంగా మారింది. గ్రామానికి చెందిన పందిరి అప్పిరెడ్డి (25) విషజ్వరం బారిన పడి మృతిచెందాడు. రాఖీ పండుగ రోజు ఉదయం అతడిని ఆసుపత్రికి తరలించే సమయంలో పాడెపై పడుకున్న తమ్ముడి చేతికి అక్క కన్నీళ్లతో రాఖీ కట్టి ఆప్యాయతను చాటుకోవడం అక్కడున్న వారిని కదిలించింది. మూడురోజుల క్రితం అప్పిరెడ్డికి జ్వరం వచ్చింది. మొదట పెద్దగా పట్టించుకోకపోవడంతో జ్వరం ఒక్కసారిగా పెరిగిపోయింది. శరీర బలహీనత పెరిగి కాలు మీద నిలబడలేని స్థితికి చేరుకున్నాడు. కుటుంబ సభ్యులు దగ్గరలోని ప్రైవేట్ వైద్యుడి వద్దకు తీసుకెళ్లగా పరీక్షల్లో విషజ్వరం అని తేలింది. మందులు వేసినా పరిస్థితి క్షీణించడంతో రాఖీ రోజు ఉదయం ఆసుపత్రికి తరలించేందుకు పాడెపై ఎక్కించారు. ఆ సమయంలో అక్క అతని పక్కన నిలబడి “నీకు ఏమీ కాదు రా తమ్ముడా%ొ% ఈ రాఖీ నిన్ను రక్షిస్తుంది” అని కన్నీళ్లు కారుస్తూ రాఖీ కట్టింది. తమ్ముడు బలహీనంగా ముసిముసి నవ్వి మళ్లీ కళ్ళు మూసుకున్నాడు. ఆసుపత్రిలో వైద్యులు చికిత్స అందించినా అప్పిరెడ్డి పరిస్థితి అదుపులోకి రాలేదు. సాయంత్రం అతడు మృతిచెందాడని వైద్యులు ప్రకటించారు. అక్క కట్టిన రాఖీ తమ్ముడి మృతదేహంపైనే ఉండగా ఆమె హృదయం పగిలిపోయింది. గ్రామం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది. “రాఖీ అంటే రక్షణ, కానీ ఇక్కడ రాఖీ కట్టి కొన్ని గంటల్లోనే తమ్ముడు పోయాడు” అని గ్రామస్థులు కన్నీటి స్వరంతో చెబుతున్నారు. అప్పిరెడ్డి వ్యవసాయ కార్మికుడు. కుటుంబంలో తల్లిదండ్రులు వృద్ధులు. అక్క పెళ్లైనప్పటికీ ప్రతి సంవత్సరం రాఖీ పండుగకు తమ్ముడి దగ్గరకు వచ్చేది. ఈసారి రాఖీ తమ్ముడికి ఆఖరి కానుకగా మారిపోవడంతో ఆవేదనకు అంతులేదు. గ్రామంలో ఈ సంఘటనతో ఆరోగ్య సదుపాయాలపై చర్చ మొదలైంది. ముందే గుర్తించి సరైన చికిత్స అందించుంటే ప్రాణం నిలిచేదని పెద్దలు వాపోతున్నారు. జ్వరం వచ్చిన వెంటనే నిర్లక్ష్యం చేయకుండా పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. రాఖీ పండుగ రోజున పాడెపై రాఖీ కట్టిన అక్క, ఆ తరువాత తమ్ముడు ఆఖరి ఊపిరి విడిచిన దృశ్యం అక్కడ ఉన్న ప్రతి ఒక్కరి కళ్లలో నీరూర్చింది.

# డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సానిటరీ ఇన్స్పెక్టర్ సేవలను ప్రభుత్వానికి సరెండర్

– వీధి నిర్వహణలో నిర్లక్ష్యం...



గోదావరిఖని (ఆకాంక్ష) : వీధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఇద్దరు అధికారులపై జిల్లా కలెక్టర్ స్పెషల్ ఆఫీసర్ ఆదేశాల మేరకు కఠిన చర్యలు తీసుకున్నారు. రామగుండం నగర పాలక సంస్థ అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) కమిషనర్ జె. అరుణ శ్రీ వివరాలు వెల్లడించారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్. హనుమంత రావు నాయక్ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన మొబైల్ అప్లికేషన్‌లో సకాలంలో డేటా అప్‌డేట్ చేయించడంలో పర్యవేక్షణ లోపం చూపడంతో పాటు, టి.యు.ఎఫ్.ఐ.డి.సి తదితర పథకాల కింద చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దిష్ట గడువులో పూర్తి చేయించడంలో విఫలమయ్యారని కమిషనర్ తెలిపారు. ఈ నిర్లక్ష్యం నేపథ్యంలో ఆయన సేవలను ప్రభుత్వానికి సరెండర్ చేస్తూ, ఆయన స్థానంలో కొత్త డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌ను నియమించవలసిందిగా పబ్లిక్ హెల్త్ %ు% మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం ఇంజనీర్-ఇన్-చీఫ్‌ను కోరినట్లు తెలిపారు. అలాగే, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా చేపట్టవలసిన పారిశుద్ధ్య కార్యక్రమాలను సక్రమంగా అమలు చేయడంలో విఫలమైన సానిటరీ ఇన్స్పెక్టర్ డి. కిరణ్‌పై కూడా చర్యలు తీసుకున్నారు. తన పరిధిలోని డివిజన్లలో పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించడంలో వైఫల్యం, నిర్లక్ష్యం కారణంగా ఆయన సేవలను కూడా ప్రభుత్వానికి సరెండర్ చేస్తూ, ఆయన స్థానంలో కొత్త సానిటరీ ఇన్స్పెక్టర్‌ను నియమించాలని సి %ు% డి ఎం ఎకు అభ్యర్థించినట్లు జె. అరుణ శ్రీ తెలిపారు. కమిషనర్ స్పష్టం చేస్తూ, ప్రజా సేవలలో నిర్లక్ష్యం, గడువులు పాటించకపోవడం, పథకాల అమలులో అలసత్వం ప్రదర్శించే అధికారులపై ఎట్టి పరిస్థితుల్లోనూ సహనం చూపబోమని హెచ్చరించారు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా నిరంతరం పర్యవేక్షణ కొనసాగుతుందని చెప్పారు.

# బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు బీజేపీలో చేరేందుకు తమతో టచ్‌లో...

– బాంబు పేల్చిన తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు




హైదరాబాద్(ఆకాంక్ష) : తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు బాంబు పేల్చారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు బీజేపీలో చేరేందుకు తమతో టచ్‌లో ఉన్నారని తెలిపారు. ఆ ఎమ్మెల్యేలు ఎవరనేది త్వరలో చెబుతామన్నారు. ఆ ఎమ్మెల్యేలు.. మా పార్టీలో చేరే తేదీలు సైతం తెలియజేస్తామని చెప్పారు. శుక్రవారం హైదరాబాద్‌లో రాష్ట్ర బీజేపీ చీఫ్ రాంచందర్ రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నాయకత్వంపై నమ్మకం లేక తమ వైపు వారు చూస్తున్నారని పేర్కొన్నారు. అయితే ఆ పార్టీ నుంచి ఐదుగురు ఎమ్మెల్యేలే కాదని.. ఆ సంఖ్య మరింత పెరిగే అవకాశముందన్నారు. ఆగస్ట్ 10వ తేదీన బీజేపీలో అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు చేరనున్నారని తెలిపారు. బీజేపీలో చేరికలకు ఇది ఆరంభం మాత్రమేనని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఇలా పార్టీలో చేరే వారి సంఖ్య భారీగా పెరుగుతుందని ఆయన జోస్యం చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగిస్తేనే అసలు దోషులు బయటకు వస్తారని ఆయన అభిప్రాయపడ్డారు. ఓటమి భయంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లడం లేదన్నారు. అయితే ఓటర్ల జాబితా అంశంపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు అయన అసహనానికి పరాకాష్టగా తెలంగాణ బీజేపీ చీఫ్ అభివర్ణించారు. బీసీల మీద ప్రేమ.. సీఎం రేవంత్ రెడ్డికి కొత్తగా వచ్చిందంటూ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు.

# క్రీడా పాఠశాలలు పతకాలు సాధించే కర్మగారాలుగా మారాలి

- – విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంలో శిక్షణ
- – ప్రతి మూడు నెలలకోసారి విద్యార్థి ఫలితాలపై సమీక్ష
- – స్పోర్ట్స్ స్కూళ్ళు, అకాడమీ లలో సీసీ కెమెరాలు ఏర్పాటు
- – క్రీడలపై సమీక్ష సమావేశం నిర్వహించిన మంత్రి వాకిటి శ్రీహరి



హైదరాబాద్(ఆకాంక్ష) : తెలంగాణ ప్రభుత్వ క్రీడా పాఠశాలలు, అకాడమీలు పతకాలు సాధించే కర్మగారాలుగా మారాలని రాష్ట్ర క్రీడా శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అధికారులను ఆదేశించారు. ఈరోజు ఎల్బీ స్టేడియంలో చైర్మన్ శివసేనారెడ్డి తో కలిసి ఆయనరాష్ట్రంలోని స్పోర్ట్స్ స్కూళ్లు, అకాడమీల పనితీరు, సవాళ్లు, భవిష్యత్ ప్రణాళికపై సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి మాట్లాడుతూ,2025%-%26 విద్యా సంవత్సరానికి పారదర్శకంగా, ప్రతిభ ఆధారంగా విద్యార్థుల ఎంపిక జరగాలనిహకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్‌తో పాటు కరీంనగర్, ఆదిలాబాద్ స్కూళ్లలో ఆధునిక క్రీడా శిక్షణ, విద్యలో మెరుగుదల సాధించాలని అధికారులకు సూచించారు. హకీంపేట్‌లో తక్షణ మరమ్మతులు, అన్ని స్కూళ్లలో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. స్పోర్ట్స్ అథారిటీ అకాడమీల పనితీరు మెరుగుపరిచి విద్యార్థి క్రీడాకారుల్లో స్ఫూర్తిని కలిగించే కార్యక్రమం నిర్వహించాలని కోరారు స్పోర్ట్స్ స్కూల్లో అకాడమీ లలో త్రైమాసికంగా బ్యాటరీ టెస్టులు నిర్వహించి , కంప్యూటరైజ్డ్ రిపోర్టులు తయారుచేసి విద్యార్థుల తల్లిదండ్రులకు పంపించే విధంగా ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను కోరారు. ప్రతిభ ఆధారంగా విద్యార్థుల వర్గీకరణ (%సా-ఖీ%) చేసి క్రీడా ప్రతిభ లేని వారిని ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూళ్లకు బదిలీ చేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు. స్పోర్ట్స్ స్కూల్లో పనిచేసే అధికారులు సిబ్బంది కోర్సులు అందరూ విద్యార్థుల సంక్షేమం కోసం తమ పిల్లలుగా చూసుకోవాలని వారికి ఇబ్బందులు రాకుండా వారి యోగక్షేమాలు చూడాల్సిన బాధ్యత తీసుకోవాలని కోరారు. ప్రేరణాత్మక తరగతులు, వ్యక్తిత్వ వికాస అంశాల్లో శిక్షణ యోగ శిక్షణ తప్పనిసరి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. తెలంగాణ విద్యార్థిని విద్యార్థులు సాధించిన విజయాలను ప్రదర్శించేందుకు ప్రతి స్పోర్ట్స్ స్కూల్ అకాడమీల్లో విద్యార్థుల తల్లిదండ్రుల కొరకు విజిటర్స్ హాల్స్ ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. ఎల్.బి. స్టేడియంలో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నిర్మాణం చేసి అన్ని అకాడమీలను స్పోర్ట్స్ స్కూల్ లలో ఏర్పాటు చేసే సీసీ కెమెరాలను ఈ కాన్ఫరెన్స్ వాళ్లకు అనుసంధించాలని తెలిపారు. క్రమం తప్పకుండా క్రీడా శాఖలోని అన్ని విభాగాలపై నిరంతరం సమీక్షలు చేస్తామని తెలిపారు. స్పోర్ట్స్ స్కూల్లో అకాడమీల పనితీరు మెరుగుపరచడమే కాకుండా అన్ని అంశాలపై దృష్టి సారించి ఎప్పటికప్పుడు అందరి అభిప్రాయాలు తీసుకుంటూ సమగ్ర క్రీడాభివృద్ధి కోసం కృషి చేస్తామని ఆయన తెలిపారు. విధుల్లో అలసత్వం వహించే ఎవరిని కూడా ఉపేక్షించమని మంత్రి శ్రీహరి తెలిపారు

# ఓటు హక్కు పై మీరు దాడిచేస్తే, మీపై మేం దాడి చేస్తాం

– ఎన్నికల సంఘం ను హెచ్చరించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ




న్యూఢిల్లీ (ఆకాంక్ష ప్రతినిధి) : భారత ప్రజలకు రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కు పై మీరు దాడిచేస్తే, మీపై మేం దాడి చేస్తామని కాంగ్రెస్ అగ్రనేత లోక్‌సభ లో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ కేంద్ర ఎన్నికల సంఘం ను హెచ్చరించారు. లోక్‌సభ ఎన్నికల్లో భారీగా అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ శుక్రవారం బెంగళూరు లోని ఫ్రీడమ్ పార్క్ లో నిర్వహించిన నిరసన సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాహుల్‌గాంధీ మాట్లాడుతూ.. ఇది కేవలం తన గొంతుక కాదని, యావత్ హిందుస్థాన్ గొంతుక అని స్పష్టం చేశారు. ఎన్నికల మోసం ఫిర్యాదుపై తన నుంచి ఈసీ అఫిడవిట్ కోరిందని, కానీ తాను ఇప్పటికే లోక్‌సభలో రాజ్యాంగంపై ప్రమాణం చేశానని రాహుల్ గుర్తుచేశారు. రాజ్యాంగ మౌలిక సూత్రం ‘ఒక వ్యక్తి, ఒక ఓటు’ అని, ఈసీ అధికారులు దానిపైనే దాడి చేస్తున్నారని విమర్శించారు. మీరు పేదలపై దాడి చేస్తున్నారంటూ మండిపడ్డారు. ఎన్నికల్లో మోసం చేసి సులభంగా తప్పించుకోవచ్చని అనుకుంటే పొరపాటని, సమయం పట్టినా మిమ్మల్ని ఒక్కొక్కరిగా పట్టుకుంటామని రాహుల్ వార్నింగ్ ఇచ్చారు. బెంగళూరు సెంట్రల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఒక్క మహాదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌పై మాత్రమే తాము దృష్టి సారించామని, అక్కడ బీజేపీ, ఈసీ కుమ్మక్కై మోసానికి పాల్పడినట్లు స్పష్టమైన ఆధారాలు లభించాయని రాహుల్‌గాంధీ ఆరోపించారు. మహాదేవపురలో మొత్తం 6.5 లక్షల ఓటర్లు ఉంటే, అందులో 1.25 లక్షల ఓట్లను దొంగిలించారని, అంటే ప్రతి ఆరుగురిలో ఒక ఓటును తారుమారు చేశారని రాహుల్‌గాంధీ చెప్పారు. ఈ మోసం ఐదు ప్రధాన పద్ధతుల్లో జరిగిందని ఆరోపించారు

# ఉంటే ఆధారాలివ్వు.. లేదంటే దేశానికి క్షమాపణ చెప్పు’..

– రాహుల్‌గాంధీ ఆరోపణలకు ఈసీ కౌంటర్




న్యూఢిల్లీ(ఆకాంక్ష ప్రతినిధి) : ఓటర్ల జాబితా లో అక్రమాలు జరుగుతున్నాయని, అధికార బీజేపీ కోసం ఎన్నికల సంఘం ఓట్ల చోరీ కి పాల్పడుతోందని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై భారత ఎన్నికల సంఘం తీవ్రంగా స్పందించింది. రాహుల్ వ్యాఖ్యలను అర్థం పర్థం లేనివిగా అభివర్ణించింది. రాహుల్‌గాంధీ తన ఆరోపణలకు కట్టుబడి ఉంటే తన సంతకంతో ప్రమాణపూర్వకంగా ఫిర్యాదు చేయాలని, లేనిపక్షంలో దేశానికి క్షమాపణ చెప్పాలని ఎన్నికల సంఘం కౌంటర్ ఇచ్చింది. గురువారం సాయంత్రం జరిగిన ఇండియా కూటమి సమావేశంలో పాల్గొన్న రాహుల్ గాంధీ.. 2024 లోక్‌సభ ఎన్నికల సందర్భంగా కర్ణాటకలోని ఓ అసెంబ్లీ సెగ్మెంట్‌లో భారీగా ఓట్ల అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ ఒక ప్రజెంటేషన్ ఇచ్చారు. ఒకే ఓటరు పేరు పలుమార్లు నమోదు కావడం, ఇతర రాష్ట్రాల ఓటర్ల జాబితాలోనూ అదే వ్యక్తి పేరు ఉండటం, ఉనికిలో లేని చిరునామాలలో ఓటర్లు ఉండటం, ఒకే ఇంటి నంబర్‌పై వందలాది ఓట్లు ఉండటం, ఫొటోలు సరిగా లేని గుర్తింపు కార్డులు, కొత్త ఓటర్ల కోసం ఉద్దేశించిన ఫారం-6 దుర్వినియోగం లాంటి అనేక అవకతవకలను తాము తమ సర్వేలో గుర్తించామని తన ప్రజెంటేషన్‌లో రాహుల్‌గాంధీ వివరించారు. అదేవిధంగా అధికార బీజేపీకి ప్రయోజనం చేకూర్చేలా ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్‌ను రూపొందించిందని, డిజిటల్ ఓటర్ల జాబితాను తమకు ఇవ్వడానికి నిరాకరించిందని రాహుల్ గాంధీ ఆరోపించారు. ఈ ఆరోపణలను ఈసీ తీవ్రంగా ఖండించింది. ‘రాహుల్ గాంధీ తన విశ్లేషణకు, ఈసీపై చేసిన ఆరోపణలకు కట్టుబడి ఉంటే ప్రమాణ పత్రంపై సంతకం చేయడానికి ఎలాంటి అభ్యంతరం ఉండకూడదు. ఒకవేళ సంతకం చేయకపోతే ఆయన తన విశ్లేషణను నమ్మడం లేదన్నట్టు. అప్పుడు ఆయన దేశానికి క్షమాపణ చెప్పాలి’ అని ఈసీ వర్గాలు స్పష్టం వ్యాఖ్యానించాయి.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక

– మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్(ఆకాంక్ష) : ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఏ పార్టీ కార్యకర్త అని కూడా చూడకుండా లబ్దిదారులను ఎంపిక చేశామని అన్నారు. ఏడేళ్ల క్రితం నిర్మించిన 592 డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పొంగులేటి ప్రారంభించారు. హనుమకొండ బాలసముద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా పేదవాడైతే చాలు ఇళ్లు ఇవ్వాలని అధికారులకు చెప్పామని, పేదల ముఖంలో నవ్వు చూడటమే లక్ష్యం అని తెలియజేశారు. గత ప్రభుత్వం రెండుపడకల గదులను పార్టీ కార్యకర్తలు, కొందరు ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రమే ఇచ్చిందని అన్నారు. మొదటి విడతలో 4.50 లక్షల మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేశామని, గత ప్రభుత్వం పదేళ్లపాటు ఎవరికీ రేషన్ కార్డులు ఇవ్వలేదని విమర్శించారు. ఈ ప్రభుత్వం 6.50 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులు ఇచ్చిందని కొనియాడారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులో భార్య పేరు, పిల్లల పేర్లు చేర్చే అవకాశం కూడా ఇవ్వలేదని మండిపడ్డారు. రైతుభరోసా కింద రైతుల ఖాతాల్లో 9 రోజుల్లోనే రూ. 9 వేల కోట్లను జమచేశామని పొంగులేటి చెప్పారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వేల కోట్ల కమీషన్ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించిందని, రూ. లక్ష కోట్లతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లకే కూలిందని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అక్రమాలను విచారణ కమిషన్ బయటపెట్టిందని అన్నారు. బిసిలకు రిజర్వేషన్లను పెంచుతూ కాంగ్రెస్ ప్రభుత్వ చట్టం చేసిందని ప్రశంసించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బిల్లులను కేంద్రంలోని బిజెపి ఆమోదించలేదని పేర్కొన్నారు. బిసి రిజర్వేషన్లకు అడ్డుపడుతున్న బిజెపికి వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు.

# పుట్టినరోజున సేవాకార్యం.

– వృద్ధాశ్రమంలో అన్నదానంతో అలరించిన ఉపేందర్



గోదావరిఖని (ఆకాంక్ష) : వీర్లపల్లిలోని ఈశ్వర కృప వృద్ధాశ్రమంలో శుక్రవారం సాంఘిక సేవా వాతావరణం అలముకుంది. ఎన్టీపీసీ హెచ్ఎంఎస్ నాయకులు సీహెచ్ ఉపేందర్ 66వ పుట్టినరోజును సాంప్రదాయ రీతిలో కాకుండా, మానవతా పరమైన కార్యక్రమాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉపేందర్ కేక్ కట్ చేసి, ఆశ్రమంలోని వృద్ధులకు స్వీట్లు పంచిపెట్టారు. అనంతరం అన్నదానం నిర్వహించి అందరినీ సత్కరించారు. వృద్ధుల అవసరాలను గుర్తించిన ఉపేందర్, రానున్న చలికాలం దృష్ట్యా 15 రోజుల్లో ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులందరికీ దుప్పట్లు అందజేస్తానని హామీ ఇచ్చారు. ఆయన పుట్టినరోజును ఈ విధంగా సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం అభినందనీయమని ఆశ్రమ నిర్వాహకులు ప్రశంసించారు. అనంతరం ఆశ్రమ తరఫున ఉపేందర్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ అధ్యక్షులు పిటి స్వామి, డైరెక్టర్లు సత్తయ్య, లక్కిడి మాధవరెడ్డి, కజాంపురం రాజేందర్, సాంబమూర్తి, మేజిక్ రాజా, చంద్రపాల్, శ్రీధర్, ప్రభాకర్, కొక్కొండ రమేష్ తదితరులు పాల్గొన్నారు. వృద్ధుల ముఖాల్లో చిరునవ్వులు పూయించిన ఈ సేవా కార్యక్రమం గ్రామంలో చర్చనీయాంశమైంది.

# టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబుకు రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలిపిన కాటారం ఏఎంసీ చైర్ పర్సన్...



కాటారం(ఆకాంక్ష) : మలహర్ మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడానికి ఈ రోజు విచ్చేసిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీనుబాబు కి, కాటారం వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్ పర్సన్ పంతకాని తిరుమల సమ్మయ్య రాఖీ కట్టి ముందస్తుగా రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పంతకాని తిరుమల సమ్మయ్యతో పాటు ఏఎంసీ డైరెక్టర్లు తిరుపతిరావు, రమేష్, శ్రీనివాస్ లు శ్రీనుబాబును శాలువాతో సత్కరించి, పార్టీ కోసం ఆయన చేస్తున్న కృషిని ప్రశంసించారు. రైతు సంక్షేమం కోసం మరింత శ్రద్ధ చూపించి, పార్టీ బలోపేతం దిశగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, ఈజీఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దండు రమేష్, కాటారం కాంగ్రెస్ అధ్యక్షుడు వేమూనూరి ప్రభాకర్ రెడ్డి, కొయ్యూరు మాజీ ఉప సర్పంచ్ మమత, పలు గ్రామాల మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. రాఖీ పండుగ స్నేహబంధం, సోదర భావానికి ప్రతీక అని, ఈ సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ సామాజిక సౌహార్దాన్ని కాపాడుకోవాలని ఈ సందర్భంగా నేతలు పిలుపునిచ్చారు.

# పెద్దపల్లి టౌన్‌లో 108 అంబులెన్స్‌పై ప్రోగ్రాం మేనేజర్ ఆకస్మిక తనిఖీ



పెద్దపల్లి (ఆకాంక్ష ప్రతినిధి): పెద్దపల్లి పట్టణంలోని 108 అంబులెన్స్ సేవలను ఉమ్మడి జిల్లా ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అత్యవసర సమయంలో ఉపయోగించే పరికరాల పనితీరు, అవసరమైన వైద్య సదుపాయాలు, రోగి రికార్డులు, అంబులెన్స్‌లోని శుభ్రత, సిబ్బంది విధి నిర్వహణ వంటి అంశాలను సవివరంగా పరిశీలించారు. తనిఖీ అనంతరం ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో 108 అంబులెన్స్ సేవలు సమయానుకూలంగా అందుబాటులో ఉండేలా సిబ్బంది జాగ్రత్తలు పాటించాలని సూచించారు. గర్భిణీ స్త్రీలు, రోడ్డు ప్రమాద బాధితులు, పాము కాటు బాధితులు వంటి అత్యవసర రోగులకు వెంటనే సేవలందించేందుకు సదా సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. అలాగే, మండల ప్రజలు 108 అంబులెన్స్ సేవలను అత్యవసర సమయాల్లో వినియోగించుకోవాలని కోరారు. తనిఖీ సమయంలో పెద్దపల్లి జిల్లా కోఆర్డినేటర్ కుమారస్వామి, ఈఎంటీ షానగంటి నరేష్, దేవేందర్, రామినేని రవి, సటుకూరి రాజకుమార్, పూరెల్ల అఖిల్ తదితరులు పాల్గొన్నారు. ఈ తనిఖీ ద్వారా సేవా ప్రమాణాలను మరింత మెరుగుపరచాలని అధికారులు సంకల్పించారు.

# బాలాజీ ఎనక్లేవ్ లోని వెంకటేశ్వర నిలయం లోఘనంగా వరలక్ష్మి వ్రతము



హైదరాబాద్(ఆకాంక్ష) : బాలాజీ ఎనక్లేవ్ లోని వెంకటేశ్వర నిలయం లో నారాయణరావు నివాసం లో సుశీల మరియు నాగేంద్ర కృష్ణ కుమారి సంయుక్త ఆధ్వర్యం లో శ్రావణ వరలక్ష్మి వ్రతము ఘనంగా భక్తి శ్రద్ధలతో నిరసించారు. ఆ లక్ష్మీదేవి కృపా కటాక్షంతో తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం సిరిసంపదలతో, సుఖ సంతోషాలతో ఉండాలనిక కోరుకొని మహిళా మూర్తులకు ఇస్తునం అమ్మ వహినం పుచ్చు కుంటున్న అమ్మ వహినం . అని వాయినాలు సంప్రదాయంగా ఇచ్చుకున్నారు.

# కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక పత్రులను అందజేయండి

– ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును మాజీ మంత్రి హరీశ్‌రావు



హైదరాబాద్(ఆకాంక్ష) : రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు కలిశారు. బీఆర్ఎస్ పార్టీ తరపున రెండు విజ్ఞాపన పత్రాలను సీఎస్‌కు హరీశ్‌రావు అందజేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదిక పత్రులను అందజేయాలని సీఎస్‌ను హరీశ్‌రావు కోరారు. హరీశ్‌రావు వెంట ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, బండారు లక్ష్మారెడ్డి ఉన్నారు. ప్రతిష్ఠాత్మక కాళేశ్వరం ప్రాజెక్టులో అక్రమాలు జరిగాయంటూ వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. ప్రభుత్వానికి 665 పేజీల నివేదికను సమర్పించిన సంగతి తెలిసిందే. అయితే ఈ పూర్తిస్థాయి నివేదికను కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయకుండా.. కేవలం 60 పేజీలతో కూడిన నివేదికను విడుదల చేసింది. ఈ నివేదికపై పలు అనుమానాలు ఉన్నాయని, ఇది ఘోష్ రిపోర్టా.. కాంగ్రెస్ రిపోర్టా..? అని బీఆర్ఎస్ నేతలు ప్రశ్నలు సంధిస్తున్న సంగతి తెలిసిందే. 665 పేజీల నివేదికను విడుదల చేయాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేస్తున్నారు.

# నిండు కుండలా మారిన హుస్సేన్ సాగర్

– దిగువ ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేసిన



హైదరాబాద్(ఆకాంక్ష) : హైదరాబాద్ వ్యాప్తంగా వాన దంచికొట్టిన సంగతి తెలిసిందే. దీంతో హైదరాబాద్ నగరం నలు వైపులా వరద పోటెత్తింది. కూకట్‌పల్లి, ఖైరతాబాద్, బేగంపేట్ వైపు నుంచి వరద నీరు భారీగా హుస్సేన్ సాగర్‌కు వచ్చి చేరింది. దీంతో హుస్సేన్ సాగర్ నిండు కుండలా మారింది. హుస్సేన్ సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 514 మీటర్లు కాగా, శుక్రవారం ఉదయం 11 గంటలకు సాగర్ నీటిమట్టం 513.63 మీటర్లకు చేరుకుంది. ప్రస్తుతం హుస్సేన్ సాగర్‌కు 1234 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది. ఔట్ ఫ్లో 1523 క్యూసెక్కులుగా ఉంది. ఈ క్రమంలో హుస్సేన్ సాగర్ దిగువ ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.

# బిజినెస్

## టెస్లాకు కోట్ల భారీ జరిమానా




ఎలక్ట్రిక్ ఆటోమొబైల్ సంస్థ టెస్లాకు ఫ్లోరిడా కోర్టు భారీ జరిమానా విధించింది. 2019లో జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో టెస్లా కారులోని ఆటో పైలట్ వ్యవస్థ లోపం వల్లే ప్రమాదం జరిగిందని ఫ్లోరిడా కోర్టు తేల్చింది. దీంతో బాధిత కుటుంబానికి 242 మిలియన్ డాలర్ల పరిహారం (భారత కరెన్సీ ప్రకారం దాదాపు రూ.2,100 కోట్లు) చెల్లించాలని సదరు కంపెనీని కోర్టు ఆదేశించింది. కేసు వివరాల్లోకి వెళితే.. ఫ్లోరిడాలోని కీ లార్గోలో 2019లో ఈ ఘటన జరిగింది. జార్జ్ మెక్ గీ అనే వ్యక్తి తన టెస్లా కారులో వెళుతూ అత్యాధునిక ఆటో పైలట్ ఫీచర్‌ను ఉపయోగించాడు. ఇది టెస్లా అందించిన ఆటోమేటెడ్ డ్రైవింగ్ వ్యవస్థ. మార్గమద్యంలో జార్జ్ మొబైల్ కారులో కింద పడిపోయింది. కారు ఆటో పైలట్ మోడ్‌లోనే ఉందని భావించిన జార్జ్ కిందకు వంగి ఫోన్ తీసుకునేందుకు ప్రయత్నించాడు. అయితే ఆ సమయంలో కారు అదుపు తప్పి పక్కనే పార్క్ చేసి ఉన్న మరో కారును ఢీకొట్టి ఇద్దరు వ్యక్తులపైకి దూసుకువెళ్లింది. ఈ ఘటనలో 22 ఏళ్ల యువతి అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె స్నేహితుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనపై బాధిత కుటుంబాలు కోర్టును ఆశ్రయించగా, సుదీర్ఘ విచారణ అనంతరం తాజాగా ఫ్లోరిడా కోర్టు తీర్పు వెల్లడించింది. ఈ ప్రమాదానికి నష్టపరిహారంగా బాధిత కుటుంబాలకు మొత్తం 329 మిలియన్ డాలర్లు చెల్లించాలని కోర్టు ఆదేశించింది. అయితే ప్రమాదానికి ఆటో పైలట్ వ్యవస్థ లోపం కూడా ఒక కారణమని గుర్తించిన న్యాయస్థానం.. ఇందుగానూ 242 మిలియన్ డాలర్లు టెస్లా కంపెనీ చెల్లించాలని ఆదేశించింది. మిగతా మొత్తం సదరు వాహన డ్రైవర్ చెల్లించాలని స్పష్టం చేసింది. అయితే ఫ్లోరిడా కోర్టు తీర్పుపై అప్పీల్ చేయనున్నట్లు టెస్లా వెల్లడించింది.

### ఐడీబీఐ బ్యాంక్‌లో వాటాల విక్రయానికి అక్టోబరులో ఆర్థిక బిడ్స్




ప్రభుత్వ రంగంలోని ఐడీబీఐ బ్యాంక్‌లో వ్యూహాత్మక వాటాల విక్రయాన్ని త్వరిత గతిన పూర్తి చేయటానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. బ్యాంక్‌లో వాటాల విక్రయానికి సంబంధించి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తృతీయ త్రైమాసికం (అక్టోబరు-డిసెంబరు)లో ఆర్థిక (ఫైనాన్షియల్) బిడ్స్‌ను ఆహ్వానించను న్నట్లు డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇన్వెస్ట్‌మెంట్ అండ్ పబ్లిక్ అసెట్ మేనేజ్‌మెంట్ (దీపమ్) కార్యదర్శి అరుణిష్ చావ్లా వెల్లడించారు. విజయవంతమైన బిడ్డర్‌ను వచ్చే ఏడాది మార్చిలో ప్రకటించే అవకాశం ఉందన్నారు. ఆసక్తి కలిగిన సంస్థలతో ఇప్పటికే ప్రాథమిక చర్చల ప్రక్రియ పూర్తయిందని, మూడో త్రైమాసికంలోనే బిడ్స్‌ను ఆహ్వానించే అవకాశం ఉందని భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. విజయవంతమైన బిడ్డర్‌ను ఎంపిక చేసిన అనంతరం అనుమతుల కోసం భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ)కు పంపించనున్నట్లు చావ్లా తెలిపారు. ఐడీబీఐ బ్యాంక్‌లో మొత్తం 60.72 శాతం వాటాల విక్రయానికి సంబంధించి ప్రభుత్వం, భారతీయ జీవిత బీమా కార్పొరేషన్ (ఎల్ఐసీ).. అక్టోబరు 2022లో ఇన్వెస్టర్ల నుంచి ఆసక్తి వ్యక్తీకరణ (ఈఓఐ)ను ఆహ్వానించాయి.

### ఐటీసీ లాభం రూ.5,343 కోట్లు




ఐటీసీ, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం జూన్ త్రైమాసికంలో రూ.5343.41 కోట్ల ఏకీకృత నికరలాభాన్ని నమోదు చేసింది. 2024-25 ఇదే కాల లాభం రూ.5176.99 కోట్లు. ఇదే సమయంలో సంస్థ ఆదాయం రూ.19,350.08 కోట్ల నుంచి రూ.23,129.35 కోట్లకు పెరిగింది. వ్యయాలు కూడా 26.73% పెరిగి రూ.16,752.31 కోట్లుగా నమోదయ్యాయి. 24 మంత్ర ఆర్గానిక్ బ్రాండ్ సంస్థ శ్రేష్ఠ నాచురల్ బయోప్రోడక్ట్స్‌ను ఈ ఏడాది జూన్ 13న కొనుగోలు చేసినందున, ప్రస్తుత ఫలితాలను ఏడాది క్రితంతో పోల్చలేమని సంస్థ వివరించింది. ఐటీసీ ఇన్ఫోటెక్ ఇండియా, సూర్యా నేపాల్, ఐటీసీ హోటల్స్ వంటి గ్రూప్ కంపెనీల పనితీరుతో అన్ని విభాగాల్లోనూ రాణించినట్లు ఐటీసీ వివరించింది. ఎఫ్ఎంసీజీ విభాగాదాయం రూ.15,354.30 కోట్లుగా ఉంది. ఇందులో సిగరెట్ల వాటానే రూ.9553.86 కోట్లు. బ్రాండెడ్ ప్యాకేజ్డ్ ఫుడ్స్, స్టాపుల్స్, మీల్స్, స్నాక్స్, డెయిరీ, బెవరేజెస్, కేక్‌లు, కాఫీ, విద్యా సంబంధ స్టేషనరీ విభాగాల ఆదాయం రూ.5800.44 కోట్లుగా ఉంది. వ్యవసాయ విభాగాదాయం రూ.9723.84 కోట్లు కాగా, పేపర్‌బోర్డులు, ప్యాకేజింగ్ ఆదాయం రూ.2116.62 కోట్లుగా నమోదైంది. ఐటీ సర్వీసులు, ఐటీసీ గ్రాండ్ సెంట్రల్ హోటల్, ఫుడ్ టెక్ నుంచి రూ.1182.59 కోట్ల ఆదాయం లభించింది. శుక్రవారం ఐటీసీ షేరు 1.14% లాభంతో రూ.416.50 వద్ద స్థిరపడింది.

## మరో రెండు బ్యాంకులు విలీనం




అప్పుడప్పుడు బ్యాంకుల్లో కొన్ని కుంభకోణాలు, లోపాలు చోటు చేసుకుంటాయి. బ్యాంకు వినియోగదారులకు సరైన సదుపాయాలు కల్పించడంలో బ్యాంకు విఫలమైతే రిజర్వ్ బ్యాంక్ చర్యలు చేపడుతుంటుంది. కొన్ని బ్యాంకులను విలీనం చేస్తుంటుంది. దీంతో ఇప్పుడు రెండు బ్యాంకులు విలీనం చేసేందుకు ఆర్బీఐ ఆమోదం తెలిపింది..దేశంలోనే అతిపెద్ద సహకార బ్యాంకు సరస్వత్ కో-ఆపరేటివ్ బ్యాంక్. న్యూ ఇండియా కో-ఆపరేటివ్ బ్యాంక్‌ను విలీనం చేసుకోవడానికి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆమోదం పొందిందని కేంద్ర బ్యాంకు శుక్రవారం ఒక పత్రికా ప్రకటనలో తెలిపింది. ఈ విలీనం ఆగస్టు 4, 2025 నుండి అమలులోకి వస్తుంది. సరస్వత్ బ్యాంక్ న్యూ ఇండియా కో-ఆపరేటివ్ బ్యాంక్ అన్ని ఆస్తులు, బాధ్యతలను స్వీకరిస్తుంది. అలాగే దాని అన్ని శాఖలు సరస్వత్ బ్యాంక్ శాఖలుగా పనిచేస్తాయి. విలీన తేదీ తర్వాత చీ×జదీూ అన్ని ఆస్తులు, బాధ్యతలను అలాగే దాని కస్టమర్లను బ్యాంక్ స్వాధీనం చేసుకుంటుంది. ఈ విలీనం ప్రక్రియం పూర్తి చేయడానికి కేంద్ర బ్యాంకు, బ్యాంకింగ్ నియంత్రణ చట్టం, 1949లోని సెక్షన్ 56తో కలిపి, సెక్షన్ 44లోని సబ్-సెక్షన్ (4) కింద తన అధికారాలను వినియోగించింది. న్యూ ఇండియా కో-ఆపరేటివ్ బ్యాంక్ డిపాజిటర్లతో సహా కస్టమర్లను ఆగస్టు 4, 2025 నుండి సరస్వత్ బ్యాంక్ కస్టమర్లుగా పరిగణిస్తారు. వారి ప్రయోజనాలకు పూర్తి రక్షణ ఉంటుంది. జూలై 22, 2025న జరిగిన ప్రత్యేక సర్వసభ్య సమావేశంలో సారస్వత్ బ్యాంక్ వాటాదారులచే విలీన ప్రక్రియ ఆమోదించింది. న్యూ ఇండియా కో-ఆపరేటివ్ బ్యాంక్ వాటాదారులచే వారి వార్షిక సర్వసభ్య సమావేశంలో కూడా దీనిని ఆమోదించింది. అలాగే తరువాత ఆమోదం కోసం =దీ×కి పంపింది. న్యూ ఇండియా కో-ఆపరేటివ్ బ్యాంక్ తన టాప్ మేనేజ్‌మెంట్ సభ్యులతో సంబంధం ఉన్న రూ.122 కోట్ల దుర్వినియోగానికి పాల్పడినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఫిబ్రవరి 2025 నుండి నియంత్రణా పరిశీలనలో ఉంది.

### తనిష్క్ నుంచి సమృద్ధి కలెక్షన్




టాటా గ్రూపు ఆభరణాల రిటెయిల్ బ్రాండ్ తనిష్క్, వరమహాలక్ష్మి వ్రతాన్ని దృష్టిలో పెట్టుకుని 'సమృద్ధి' కలెక్షన్‌ను విడుదల చేసింది. ఆర్థిక సమృద్ధి, ఆరోగ్యం, విజయం కోసం చేసుకునే ఈ పండగ తెలుగు రాష్ట్రాల సాంస్కృతిక వైభవంలో కీలకమని.. ఈ ఆధ్యాత్మికతలో కీలకమైన సంప్రదాయ దీపం నుంచి ప్రేరణ పొంది ఈ తాజా కలెక్షన్‌ను విడుదల చేసినట్లు తనిష్క్ వెల్లడించింది. ఈ పండగ సందర్భంగా బంగారు ఆభరణాలపై గ్రాముకు రూ.450, వజ్రాభరణాల విలువపై 20% వరకు తగ్గింపు అందిస్తున్నట్లు వివరించింది. తనిష్క్ గోల్డ్ ఎక్స్ఛేంజ్‌నూ కొనుగోలుదారులు ఉపయోగించుకోవచ్చని పేర్కొంది. ఆగస్టు 7 నుంచి 10 వరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలోని అన్ని స్టోర్లలో ఈ ఆఫర్ ఉంటుందని తెలిపింది. సమృద్ధి కలెక్షన్‌లో నెక్లెస్‌లు, గాజులు, చెవిపోగులు తదితరాలున్నాయని తనిష్క్ ప్రాంతీయ బిజినెస్ మేనేజర్ వాసుదేవ రావు తెలిపారు. క్లిష్టమైన నకాషి పని, యాంటిక్ ఫినిష్‌తో రూపొందించిన ఆభరణాల్లో అద్భుత రంగుల రాళ్లు ఉన్నాయని, సూక్ష్మ అంశాలకు సైతం అమిత ప్రాధాన్యం ఇచ్చినట్లు వివరించారు.

# స్పోర్ట్స్

## ఊహించని రీతిలో చెలరేగిన ఆకాశ్.. గంభీర్, గిల్ రియాక్షన్ వైరల్

ఇంగ్లండ్‌తో ఐదో టెస్టులో టీమిండియా పేసర్ ఆకాశ్ దీప్ అర్ధ శతకంతో మెరిశాడు. శనివారం నాటి మూడో రోజు ఆట సందర్భంగా డెబ్బై బంతుల్లో యాభై పరుగుల మైలురాయిని చేరుకున్నాడు. టెస్టుల్లో తన తొలి హాఫ్ సెంచరీని ఇంగ్లండ్ గడ్డ మీద నమోదు చేశాడు.

గంభీర్, గిల్, జడేజా రియాక్షన్ వైరల్

నైట్ వాచ్‌మన్‌గా వచ్చి అర్ధ శతకంతో ఆకాశ్ దీప్ ఇరగదీయడంతో భారత శిబిరంలో నవ్వులు పూశాయి. హాఫ్ సెంచరీని సెలబ్రేట్ చేసుకునే క్రమంలో ఆకాశ్ బ్యాట్ పైకెత్తగానే.. కెమెరాలు ఇండియన్ డ్రెసింగ్‌రూమ్ వైపు మళ్లాయి. లోపల కూర్చుని ఉన్న హెడ్‌కోచ్ గౌతం గంభీర్ చిరునవ్వులు చిందించాడు.

మరోవైపు.. బయటకు వచ్చిన కెప్టెన్ శుబ్‌మన్ గిల్, ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా చప్పట్లతో ఆకాశ్ దీప్‌ను ఉత్సాహపరుస్తూ అతడికి శుభాకాంక్షలు తెలియజేశారు. అయితే, టీమిండియా రెండో ఇన్నింగ్స్ 43వ ఓవర్లో ఇంగ్లండ్ పేసర్ జేమీ ఓవర్టన్ బౌలింగ్‌లో షాట్ ఆడేందుకు ప్రయత్నించిన



ఆకాశ్ దీప్.. పాయింట్ దిశగా బంతిని గాల్లోకి లేపాడు.

66.. అవుట్

అక్కడికి దగ్గర్లో ఫీల్డింగ్ చేస్తున్న గస్ అట్కిన్సన్ పరుగెత్తుకుని వచ్చి డైవ్ చేసి మరీ బంతిని అందుకున్నాడు. దీంతో ఆకాశ్ దీప్ 'హీరోచిత' ఇన్నింగ్స్‌కు తెరపడింది. మొత్తంగా 94 బంతులు ఎదుర్కొన్న అతడు.. 12 ఫోర్ల సాయంతో 66 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద నిష్క్రమించాడు. ఫలితంగా టీమిండియా మూడో వికెట్ కోల్పోయింది. కాగా 75/2 ఓవర్‌నైట్ స్కోరుతో శనివారం నాటి ఆట మొదలుపెట్టి టీమిండియా.. భోజన విరామ సమయానికి 44 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 189 పరుగులు చేసింది. ఓపెనర్ యశస్వి జైస్వాల్ 85, కెప్టెన్ శుబ్‌మన్ గిల్ 11 పరుగులతో క్రీజులో ఉన్నారు. లంచ్ బ్రేక్ సమయానికి టీమిండియా ఇంగ్లండ్ కంటే 166 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఇక ఈ మ్యాచ్‌లో గెలిస్తేనే టీమిండియా ఇంగ్లండ్‌తో ఐదు టెస్టుల సిరీస్‌ను 2-2తో సమం చేయగలుగుతుంది.

**భారత్ వర్సెస్ ఇంగ్లండ్ ఐదో టెస్టు**

వేదిక: కెన్నింగ్‌టన్ ఓవల్, లండన్

టాస్: ఇంగ్లండ్.. తొలుత బౌలింగ్

భారత్ తొలి ఇన్నింగ్స్ స్కోరు: 224

ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ స్కోరు: 247.

### సెంచరీకి చేరువలో యశస్వీ.. ఓవల్ టెస్టుపై పట్టుబిగించిన టీమిండియా



సిరీస్ ఫలితాన్ని నిర్ణయించే ఓవల్ టెస్టులో భారత జట్టు పట్టుబిగించింది. ఆదిలోనే రెండు వికెట్లు పడినా.. అద్భుత పోరాటంతో మ్యాచ్‌ను శాసించే స్థితికి చేరుకుంది టీమిండియా. రెండో రోజు అర్ధ శతకంతో జట్టును ఆదుకున్న ఓపెనర్ యశస్వీ జైస్వాల్ (85 నాటౌట్), నైట్ వాచ్‌మన్ ఆకాశ్ దీప్(66)లు బౌండరీల మోతతో శతక భాగస్వామ్యం నెలకొల్పారు. ఇంగ్లండ్ బౌలర్లకు ఏమాత్రం అవకాశం ఇవ్వని ఈ ద్వయాన్ని లంచ్‌కు ముందు ఓవర్టన్ విడదీశాడు. ఆ తర్వాత కెప్టెన్ శుభ్‌మన్ గిల్(11 నాటౌట్) దూకుడుగా ఆడాడు. దాంతో.. లంచ్ బ్రేక్ సమయానికి భారత్ 3 వికెట్ల నష్టానికి 189 రన్స్ కొట్టింది. ప్రస్తుతానికి గిల్ సేన 166 పరుగుల ఆధిక్యంలో ఉంది. మూడో రోజు తొలి సెషన్‌లో ఇంగ్లండ్ పేసర్లకు యశస్వీ జైస్వాల్ (85 నాటౌట్), ఆకాశ్ దీప్(66 : 94 బంతుల్లో 12 ఫోర్లు)లు ఏమాత్రం అవకాశం ఇవ్వలేదు. స్లిప్‌లో ఫీల్డర్ల మధ్యలోంచి యశస్వీ బంతిని బౌండరీలకి తరలిస్తూ స్కోర్ బోర్డును నడిపించాడు. ఆకాశ్ సైతం చకచకా సింగిల్స్ తీస్తూ.. ఆపై ఫోర్లతో విరుచుకుపడ్డాడు. ఆతిథ్య జట్టు బౌన్సర్లను కాచుకొన్న క్రీజులో నిలిచిన ఆకాశ్.. అట్కిన్సన్ ఓవర్లో బౌండరీలతో కెరీర్లో మొదటి అర్ధ శతకం నమోదు చేశాడు. తద్వారా నైట్‌వాచ్‌మన్‌గా ఫిఫ్టీ కొట్టిన రెండో భారత క్రికెటర్‌గా అతడు చరిత్రకెక్కాడు. 2011లో అమిత్ మిశ్రా ఇంగ్లండ్ పైనే 84 రన్స్ బాదాడు. ఆకాశ్ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగానే బాల్కనీలోని భారత కెప్టెన్ గిల్, ఇతర ఆటగాళ్లు చప్పట్లు కొడుతూ ఆకాశ్‌ను అభినందించారు. ఎప్పుడూ సీరియస్‌గా ఉండే కోచ్ గౌతం గంభీర్ సైతం నవ్వాడు. ఫిఫ్టీ తర్వాత కూడా దంచేస్తున్న అతడిని ఓవర్టన్ పెవిలియన్ పంపాడు. బౌన్స్ అయిన బంతిని అంచనా వేయలేకపోయాడు.. గాల్లోకి లేచిన బంతిని అట్కిన్సన్ పరిగెత్తుతూ వచ్చి క్యాచ్ అందుకోగా.. మూడో వికెట్ 107 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. అనంతరం శుభ్‌మన్ గిల్ (11 నాటౌట్) రెండు ఫోర్లతో చెలరేగగా లంచ్ బ్రేక్‌లోపు భారత్ 189/3తో పటిష్ట స్థితిలో నిలిచింది.

## బహిష్కరించిన భారత్.. పాక్ క్రికెట్ బోర్డు సంచలన నిర్ణయం!




వరల్డ్ చాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ -2025 టోర్నమెంట్‌లో సెమీస్ ఆడకుండానే ఇండియా చాంపియన్స్ వెనుదిరిగింది. సెమీ ఫైనల్లో భాగంగా చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌ను ఎదుర్కోవాల్సి రావడమే ఇందుకు కారణం. పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో.. ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే దేశంతో ?క్రీడల్లోనూ ఎలాంటి 'బంధం' వద్దంటూ భారత ఆటగాళ్లు ఈ మ్యాచ్‌ను బహిష్కరించారు.

**దేశమే ముఖ్యమంటూ..**

ఫలితంగా ఇండియా చాంపియన్స్ టోర్నమెంట్ నుంచే వెనుదిరిగాల్సి వచ్చినా.. దేశమే తమకు ముఖ్యమంటూ ఈ నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు.. ఇండియా చాంపియన్స్ తప్పుకోవడంతో పాకిస్తాన్ చాంపియన్స్ నేరుగా ఫైనల్‌కు చేరుకుంది.

**సర్వహక్కులు పాకిస్తాన్ క్రికెట్ బోర్డువే**

ఇక ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించిన పాకిస్తాన్ క్రికెట్ బోర్డు సంచలన నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇకపై ప్రైవేట్ క్రికెట్ లీగ్‌లలో దేశం పేరును వాడటాన్ని పూర్తిగా నిషేధించినట్లు సమాచారం. వార్తా సంస్థ %ూచీ×% నివేదిక ప్రకారం.. "ప్రైవేట్ సంస్థలు పాకిస్తాన్ పేరును తమ లీగ్‌లలో ఉపయోగిస్తే వారిపై చట్టబద్ధమైన చర్యలు తీసుకుంటాం. క్రికెట్ ఈవెంట్లలో దేశం పేరు వాడుకునే సర్వహక్కులు పాకిస్తాన్ క్రికెట్ బోర్డుకు మాత్రమే ఉన్నాయి. గురువారం జరిగిన బోర్డ్ డైరెక్టర్ల సమావేశంలో కూలంకషంగా చర్చించిన తర్వాతే ఈ నిర్ణయం తీసుకున్నారు. డబ్ల్యూసీఎల్ రెండో ఎడిషన్లో భారత క్రికెటర్లు పాకిస్తాన్‌తో ఆడమంటూ తిరస్కరించడం.. దేశ గౌరవానికి భంగం కలిగించింది. అందుకే ప్రైవేటు లీగ్‌లలో దేశం పేరు వాడవద్దని నిర్ణయించారు" అని పీసీబీ సన్నిహిత వర్గాలు తెలిపాయి.

**ఆసియా కప్‌లో మాత్రం దాయాదుల పోరు!**

ఇదిలా ఉంటే.. ఆసియా కప్-2025లో మాత్రం టీమిండియా పాకిస్తాన్‌తో ఆడేందుకు ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చినట్లు తెలుస్తోంది. ఈసారి టీ20 ఫార్మాట్లో నిర్వహించే ఈ టోర్నీకి భారత్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. అయితే, తటస్థ వేదికలపై మాత్రమే ఆడతామంటూ దాయాదులు గతంలో చేసుకున్న ఒప్పందం ప్రకారం.. యూఏఈలో టోర్నీ జరుగనుంది. ఈ క్రమంలో లీగ్ దశలో ఓసారి, సూపర్ ఫోర్ మ్యాచ్‌లో ఓసారి చిరకాల ప్రత్యర్థులు తలపడే అవకాశం ఉంది. మరోవైపు.. డబ్ల్యూసీఎల్-2025లో శనివారం నాటి ఫైనల్లో పాకిస్తాన్.. సౌతాఫ్రికా చాంపియన్స్‌ను ఢీకొట్టనుంది.

# ఖాళీ కడుపుతో వీటిని తింటున్నారా..?



మీరు కూడా మీ రోజును స్వీట్లతో ప్రారంభిస్తారా? ఖాళీ కడుపుతో స్వీట్లు తింటూ సమయాన్ని ఆస్వాదిస్తారా..? అయితే.. మీకో షాకింగ్ న్యూస్. ఈ అలవాటు మీ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. ఉదయం నిద్రలేచిన వెంటనే తీపి పదార్థాలు తినడం చాలా మంది దినచర్యలో భాగం.. అది టీ అయినా.. బిస్కెట్లు లేదా స్వీట్.. లేదా బ్రెడ్-జామ్ వంటి తేలికపాటి తీపి ఏదైనా కావచ్చు.. కానీ ఖాళీ కడుపుతో స్వీట్లు తినడం నిజంగా సురక్షితమేనా? ఇది సాధారణ అలవాటు అనుకోవచ్చా..? లేదా ఆరోగ్యానికి హానికరమా? ఏ విధంగా శరీరాన్ని దెబ్బతీస్తుంది..? ఇటీవలి పరిశోధన.. వైద్య నిపుణుల అభిప్రాయం దీనిపై చాలా దిగ్భ్రాంతికరంగా ఉన్నాయి. శరీరం ఖాళీ కడుపుతో స్వీట్లు (గ్లూకోజ్ లేదా ఫ్రక్టోజ్) తీసుకున్నప్పుడు, రక్తంలో చక్కెర అకస్మాత్తుగా వేగంగా పెరుగుతుంది. ఇది శరీరంలో ఇన్సులిన్ హార్మోన్ పెద్ద మొత్తంలో విడుదలకు కారణమవుతుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ క్లినికల్ న్యూట్రిషన్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం.. ఉదయం ఖాళీ కడుపుతో స్వీట్లు తినడం వల్ల ఇన్సులిన్ నిరోధకత ప్రమాదం పెరుగుతుంది. ఇది టైప్ 2 డయాబెటిస్, ఊబకాయం వంటి వ్యాధులకు కారణమవుతుంది. ఈ అలవాటు చాలా కాలం పాటు కొనసాగితే, అది జీవక్రియ ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తుంది. ఉదయం ఖాళీ కడుపుతో స్వీట్లు తినడం వల్ల మీకు తక్షణ శక్తి.. మంచి అనుభూతి లభిస్తుందని.. కానీ ఆరోగ్యానికి హాని కలిగిస్తుందని.. RML హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగానికి చెందిన డాక్టర్ సుభాష్ గిరి వివరిస్తున్నారు. కానీ కొంతకాలం తర్వాత రక్తంలో చక్కెర తగ్గినప్పుడు, మీరు అలసట, చిరాకు, తక్కువ శక్తి వంటి సమస్యలను ఎదుర్కొంటారు. దీనిని షుగర్ క్రాష్ అంటారు. ఇది రోజు సామర్థ్యాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. కొంతమంది నిపుణులు దీనిని రియాక్టివ్ హైపోగ్లైసీమియా అని పిలుస్తారు.. దీనిలో రక్తంలో చక్కెర మొదట పెరుగుతుంది.

తరువాత చాలా వేగంగా తగ్గుతుంది. స్వీట్లలో ఉండే ప్రాసెస్ చేసిన చక్కెర ఖాళీ కడుపుతో తీసుకుంటే గ్యాస్, ఆమ్లత్వం, అజీర్ణం కలిగిస్తుంది. ఖాళీ కడుపుతో స్వీట్లు తినడం వల్ల కడుపులోని మంచి బ్యాక్టీరియా సమతుల్యత దెబ్బతింటుంది. దీనివల్ల శరీరంలో వాపు, ఉబ్బరం వంటి సమస్యలు వస్తాయి. ఉదయం సమయం జీర్ణవ్యవస్థకు చాలా సున్నితంగా ఉంటుంది. కాబట్టి ఈ సమయంలో ప్రాసెస్ చేసిన లేదా శుద్ధి చేసిన చక్కెరను నివారించడం మంచిది.

# చక్కెరకు బదులు ఇవి వాడుతున్నారా?





శరీరంలో చక్కెర మోతాదు తగ్గించుకునే ప్రయత్నంలో చాలామంది స్వీట్నర్లను ఆశ్రయిస్తుంటారు. అయితే, 'ఎరిత్రిటాల్' వంటి కొన్ని స్వీట్నర్లు ఆరోగ్యానికి హానికరం కావచ్చని తాజా అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. వీటి వినియోగం గుండె, మెదడుకు సంబంధించిన తీవ్ర సమస్యలకు దారితీయవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. షుగర్ ఫ్రీ పేరుతో దొరికే స్వీట్నర్స్‌లో ఉండే ఈ ప్రమాదకర పదార్థం ప్రాణాలకు డేంజర్ కావచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మధుమేహం బారిన పడినవారు, బరువు తగ్గాలనుకునేవారు చక్కెర వాడకాన్ని తగ్గించడం సర్వసాధారణం. ఈ క్రమంలో, చాలామంది రుచి కోసం కృత్రిమ తీపి పదార్థాలు (స్వీట్నర్స్) వాడుతున్నారు. అయితే, అన్ని స్వీట్నర్లు సురక్షితం కాదని, ముఖ్యంగా 'ఎరిత్రిటాల్' అనే ఒక రకం స్వీట్నర్ ప్రాణానికే ప్రమాదకరమని తాజా అధ్యయనాలు హెచ్చరిస్తున్నాయి. దీని వాడకం వల్ల గుండెపోటు, మెదడు స్ట్రోక్ వచ్చే ముప్పు పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు. ఏంటీ ఎరిత్రిటాల్? ఎందుకు ప్రమాదం? ఎరిత్రిటాల్ అనేది తక్కువ కేలరీలు ఉండే ఒక స్వీట్నర్. దీన్ని షుగర్-ఫ్రీ డ్రింక్స్, ఐస్ క్రీమ్స్, కీటో డైట్ స్నాక్స్‌లో ఎక్కువగా వాడుతుంటారు. ఇది సాధారణ చక్కెరలాగే తీపిగా ఉన్నప్పటికీ, రక్తంలో చక్కెర స్థాయిలను పెంచదు. అందుకే డయాబెటిస్ ఉన్నవారు, బరువు తగ్గాలనుకునేవారు దీనిని ఎక్కువగా వినియోగిస్తారు. అయితే, ఎరిత్రిటాల్ సురక్షితం కాదని పలు అధ్యయనాలు స్పష్టం చేశాయి. యూనివర్సిటీ ఆఫ్ కొలరాడోకు చెందిన నిపుణులు జరిపిన పరిశోధనలో ఎరిత్రిటాల్ మెదడులోని కణాలను దెబ్బతీస్తుందని, మెదడుకు రక్త సరఫరా చేసే నాళాలపై తీవ్ర ఒత్తిడిని పెంచుతుందని తేలింది. దీన్ని వాడిన మూడు గంటల్లోనే శరీరంలో ఈ మార్పులు కనిపించడం గమనార్హం. సోడా తీసుకున్నప్పుడు ఎలాంటి నష్టం జరుగుతుందో, ఎరిత్రిటాల్ కూడా అంతే స్థాయిలో డ్యామేజ్ చేస్తుందని పరిశోధకులు గుర్తించారు. గుండెపోటు, స్ట్రోక్ ముప్పు: ఎరిత్రిటాల్ వాడకం వల్ల శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్ స్థాయిలు తగ్గిపోతాయి. నైట్రిక్ ఆక్సైడ్ రక్తనాళాలు వెడల్పుగా ఉండటానికి, రక్త సరఫరా సజావుగా సాగడానికి తోడ్పడుతుంది. ఇది తగ్గడం వల్ల రక్తనాళాలు కుచించుకుపోయి, రక్తం గడ్డకట్టే సమస్యలు తలెత్తుతాయి. దీంతో ఫ్రీ రాడికల్స్ స్థాయిలు పెరిగి శరీర కణాలు దెబ్బతింటాయి. క్లీవ్‌ల్యాండ్ క్లినిక్ నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం, అమెరికాలో 4 వేల మందిపై జరిపిన పరిశోధనలో ఎరిత్రిటాల్ తీసుకుంటున్నవారిలో గుండెపోటు, బ్రెయిన్ స్ట్రోక్ వచ్చే ముప్పు ఎక్కువగా ఉన్నట్లు తేలింది. కేవలం 30 గ్రాముల ఎరిత్రిటాల్ వినియోగం కూడా ప్రమాదకరమేనని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# ఆ నలుగురిలో మీరున్నారా..?



అప్పటిదాకా బాగానే ఉంటారు. మనతో నవ్వుతూ మాట్లాడతారు. ఇంతలోనే పక్షవాతం బారిన పడ్డారనే సమాచారం మనల్ని దిగ్భ్రాంతికి గురిచేస్తుంది. బ్రెయిన్ స్ట్రోక్ అంటే నూటికో కోటికో వచ్చే జబ్బు కాదు. ప్రతి నలుగురిలో ఒకరికి వచ్చే ప్రమాదం ఉంది. ఆ నలుగురిలో మీరున్నారా? అది తెలుసుకోవడం ఎలా? ఇంతకీ మీ బ్రెయిన్ భద్రమేనా? దేశంలో బ్రెయిన్ స్ట్రోక్ కేసులు ఆందోళనకర స్థాయిలో పెరిగిపోతున్నాయి. ప్రతి నలుగురిలో ఒకరు పక్షవాతం బారిన పడుతున్నారు. గత 20 ఏళ్లలో దేశంలో బ్రెయిన్ స్ట్రోక్ కేసులు డబుల్ అయ్యాయి అంటే.. మెదడుకు డేంజర్ బెల్స్ ఏ స్థాయిలో మోగుతున్నాయో మనం అర్థం చేసుకోవచ్చు. బ్రెయిన్ స్ట్రోక్.. మన దేశంలో కోట్లాదిమందిని పీడిస్తున్న వ్యాధి. ప్రతి 20 సెకండ్లకు ఒకరికి పక్షవాతం వస్తుందని, ఏటా దాదాపు 18 లక్షల మంది బ్రెయిన్ స్ట్రోక్‌తో పక్షవాతానికి గురౌతున్నారని మీకు తెలుసా? దీనికి సంబంధించి అనేక రకాల చికిత్స విధానాలు అందుబాటులో ఉన్నప్పటికీ, వాటి మీద అవగాహన లేక ఎంతోమంది ప్రాణాల మీదికి తెచ్చుకుంటున్నారు.

ఒక శాతం మంది మాత్రమే మెరుగైన వైద్యంతో బయటపడుతున్నారు. అసలు బ్రెయిన్ స్ట్రోక్ రావడానికి మారుతున్న జీవనశైలి, ఒత్తిడి, జన్యుపరమైన కారణాలు, ఒబేసిటీ, హై బీపీ, డయాబెటిస్, స్మోకింగ్ వంటివి ప్రధాన కారణాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. డ్రింకింగ్, అన్ హెల్తీ ఫుడ్ హ్యాబిట్స్ కూడా ఇబ్బందికరంగా మారయంటున్నారు. బ్రెయిన్ స్ట్రోక్‌తో పక్షవాతానికి గురయ్యేవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. ఇందులో 25శాతం మంది 40 ఏళ్ల లోపువారే అవ్వడం మరింత ప్రమాదకరం అంశం. ఇటీవల కాలంలో బ్రెయిన్ స్ట్రోక్ కేసులు బాగా పెరుగుతున్నాయి. ఒకప్పుడు వయసు పైబడిన వారికే వచ్చే ఈ బ్రెయిన్ స్ట్రోక్ ఇప్పుడు చిన్న వయసు వారికి కూడా రిస్క్ ను పెంచేసింది. 20 ఏళ్లతో పోల్చితే పక్షవాతం కేసులు రెట్టింపు అయ్యాయని రిపోర్టులు తెలుపుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ప్రమాదకరంగా మారుతున్న వ్యాధుల్లో బ్రెయిన్ స్ట్రోక్ ప్రధానంగా ఉండడం ఆందోళనకు గురి చేస్తోంది.

మెదడుకు రక్త సరఫరా అకస్మాత్తుగా ఆగిపోవడం లేదా మెదడులోని రక్తనాళాలు పగిలిపోవడంతో బ్రెయిన్ స్ట్రోక్ వస్తుంది.

దీంతో మెదడులోని కణాలు చనిపోయి.. ఏదో ఒక అవయవం చచ్చుబడిపోవడం లేదా చనిపోయే అవకాశం ఉంటుంది. స్ట్రోక్ వచ్చిన ఒక్క నిమిషంలోనే, బ్రెయిన్‌లో 20 లక్షల న్యూరాన్స్ చనిపోతాయని నిపుణులు చెబుతున్నారు.

# వ్యాధుల్ని నయం చేసే కరక్కాయ..!



కొవ్వు కరిగించేందుకు సహకరిస్తుంది. కరక్కాయ పొడిలో ఉప్పు చేర్చి.. దంతధావనం చేస్తే చిగుళ్లు గట్టిపడి వ్యాధులు రావని పెద్దలు చెపుతుంటారు. కరక్కాయ నమలడం వలన పిప్పిపన్ను పోటు తగ్గుతుందట. భోజనానికి అరగంట ముందు కరక్కాయ చూర్ణానికి కొంచెం బెల్లం కలిపి అరచెంచాడు మోతాదుగా రెండు పూటలా తీసుకుంటుంటే రక్తమొలలు తగ్గిపోతాయని చెపుతుంటారు. కరక్కాయను ఆయుర్వేదంలో విరివిగా ఉపయోగిస్తారు. ఎన్నోఔషధ గుణగణాలు కలిగిన కరక్కాయలో చలవ చేసే గుణం ఉంది. ఇది పైత్యాన్ని హరిస్తుంది. దగ్గుతో బాధపడేవారు చిన్న కరక్కాయ ముక్కను బుగ్గన ఉంచుకుంటే ఉపశమనం కలుగుతుంది. కరక్కాయ దీర్ఘకాలిక దగ్గుకు మంచి పరిష్కారం. చిన్న పిల్లలకు కూడా కరక్కాయ పొడి పాలలో కలిపి తినిపించవచ్చు. దీంతో జలుబు, దగ్గు తగ్గిపోతుంది. కరక్కాయ జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరుస్తుంది. మలబద్ధకాన్ని నివారిస్తుంది. ఆరోగ్యకరమైన పేగు కదలికలకు కూడా ఇది తోడ్పడుతుంది. త్వరగా ఆహారం జీర్ణం అవుతుంది. అంతేకాదు ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. తరచూ కరక్కాయను తీసుకుంటే చర్మ సంబంధిత సమస్యలు తగ్గిస్తుంది. ప్రధానంగా దురదలు, ఎగ్జిమా వ్యాధి కూడా ఇది మంచి రెమిడీ. కరక్కాయతో చర్మ సౌందర్యాన్ని కూడా పెంచుకోవచ్చు. అంతేకాదు కరక్కాయ పొడిని ముఖానికి అప్లై చేస్తే కూడా మొటిమలు మాయం అవుతాయి. ముఖం కాంతివంతంగా మారిపోతుంది. కరక్కాయ ముక్కలను నీళ్లలో నానపెట్టి, ఆ నీటిని తాగితే గుండెకు బలం. వాంతులవుతున్నప్పుడు కరక్కాయ పొడిని మంచినీళ్లలో కలిపి తీసుకుంటే తగ్గుతాయి. కరక్కాయలోని యాంటీఆక్సిడెంట్లు శరీరంలోని విషాలను బయటకు పంపించేస్తాయి. ఉదయం ఖాళీ కడుపున తీసుకోవడం వల్ల మంచి ఫలితాలు లభిస్తాయి. కొవ్వు కరిగించేందుకు సహకరిస్తుంది. కరక్కాయ పొడిలో ఉప్పు చేర్చి.. దంతధావనం చేస్తే చిగుళ్లు గట్టిపడి వ్యాధులు రావని పెద్దలు చెపుతుంటారు. కరక్కాయ నమలడం వలన పిప్పిపన్ను పోటు తగ్గుతుందట. భోజనానికి అరగంట ముందు కరక్కాయ చూర్ణానికి కొంచెం బెల్లం కలిపి అరచెంచాడు మోతాదుగా రెండు పూటలా తీసుకుంటుంటే రక్తమొలలు తగ్గిపోతాయని చెపుతుంటారు.

# బెల్లీ ఫ్యాట్ తగ్గించే దాల్చినచెక్క..!

బరువు తగ్గడం, ముఖ్యంగా బెల్లీ ఫ్యాట్‌ను తగ్గించుకోవడం ఎంతోమందికి ఒక సవాలుగా మారింది. వ్యాయామాలు, యోగా వంటివి దైనందిన జీవితంలో భాగం చేసుకుంటున్నా, ఆహార నియమాలు పాటించడం అంతే ముఖ్యం. ఫైబర్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడంతో పాటు, బరువు తగ్గేందుకు సహాయపడే కొన్ని ప్రత్యేక పదార్థాలను డైట్‌లో చేర్చుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అలాంటి అద్భుతమైన పదార్థమే మన వంటింట్లో నిత్యం వాడే దాల్చినచెక్క. ఈ సుగంధ ద్రవ్యం కేవలం రుచికే కాదు, బరువు తగ్గడానికి కూడా అద్భుతంగా పనిచేస్తుంది. దాల్చినచెక్కను సరైన పద్ధతిలో ఎలా ఉపయోగించాలో ఇప్పుడు వివరంగా తెలుసుకుందాం. దాల్చినచెక్కలో అనేక ఔషధ గుణాలు దాగి ఉన్నాయి. ఇది ఆకలిని నియంత్రించడంలో, రక్తంలో చక్కెర స్థాయిలను అదుపు చేయడంలో, కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో, వెంటబాలిజంను మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అంతేకాదు, ఇందులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ ఆక్సిడెంట్, యాంటీ క్యాన్సర్ గుణాలు పుష్కలంగా ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఇది ఆరోగ్యంగా ఉండటానికి అన్ని విధాలుగా తోడ్పడుతుంది. దాల్చినచెక్క నీళ్లు: ఒక లీటర్ నీటిని బాగా మరిగించి, అందులో రెండు దాల్చినచెక్క ముక్కలు లేదా రెండు టీస్పూన్ల దాల్చినచెక్క పొడి వేయాలి. పది నిమిషాలు మరిగించి, నీటి రంగు మారిన తర్వాత స్టవ్ ఆఫ్ చేసి వడగట్టాలి. ఈ నీటిని ఒక బాటిల్‌లో పోసుకుని రోజంతా అప్పుడప్పుడూ తాగాలి. ఉదయం పరగడుపున తీసుకుంటే మరింత మంచి ఫలితం ఉంటుంది.



అల్లం, దాల్చినచెక్క డ్రింక్: ఒకటిన్నర కప్పుల నీటిని మరిగించి, రెండు దాల్చినచెక్క ముక్కలు, ఒక చిన్న అల్లం ముక్క వేయాలి. నీరు మరుగుతుండగానే పావు టీస్పూన్ గుగ్గుల పొడి (శరీరంలోని అదనపు కొవ్వును కరిగిస్తుంది), పావు టీస్పూన్ గార్సీనియా పొడి (మలబార్ చింతపండు) లేదా మాంగోస్టీన్ పొడి కలపాలి. ఈ పదార్థాలన్నీ కలిపి మరిగించిన తర్వాత, నీటిని వడగట్టి చిటికెడు పసుపు (బరువు తగ్గించే కర్ క్యుమిన్ ఉంటుంది) కలపాలి. ఈ డ్రింక్‌ను నెల రోజుల పాటు ప్రతి రాత్రి పడుకునే ముందు తాగితే బెల్లీ ఫ్యాట్ వేగంగా కరిగిపోతుంది. వంటల్లో దాల్చినచెక్క పొడి: రోజువారీ వంటల్లో, సలాడ్స్, టీలలో దాల్చినచెక్క పొడిని కలుపుకోవడం ద్వారా కూడా బరువు తగ్గవచ్చు. ఇది కేవలం ఆరోగ్య ప్రయోజనాలే కాకుండా, వంటలకు అదనపు రుచి, సువాసనను అందిస్తుంది. పొట్ట చుట్టూ కొవ్వు ఎక్కువగా ఉన్నవారికి గుండె జబ్బులు, మధుమేహం, ఆస్తమా వంటివి వచ్చే ముప్పు ఎక్కువగా ఉంటుంది. కాబట్టి, ఈ పద్ధతులను పాటించడం ద్వారా ఆరోగ్యంగా ఉండటంతో పాటు, బెల్లీ ఫ్యాట్‌ను తగ్గించుకోవచ్చు.

# ఈ పండు తింటే అరగంటలో కడుపు క్లీన్..!

గుండె జబ్బుల ప్రమాదాన్ని నివారిస్తుంది. రక్తంలో హిస్టమైన్ ఉత్పత్తిని నిరోధించి, అలెర్జీ లక్షణాలను తగ్గిస్తుంది. అంతేకాదు.. పీచ్ పండుతో అందాన్ని కూడా రెట్టింపు చేసుకోవచ్చు. పండులో విటమిన్ ఎ, సి ఎక్కువగా ఉండటం వల్ల ఈ పండుతో ఫేషియల్ చేయడం వల్ల చర్మం ముడతలు తొలగిపోయి, చర్మ రంధ్రాలలోని మలినాలు తొలగిపోయి ముఖం శుభ్రంగా, మెరుస్తూ ఉంటుంది. పీచ్ పండు.. దీనినే స్టోన్ ఫ్రూట్, పర్షియన్ ఫ్రూట్ అని కూడా పిలుస్తారు. పసుపు, తెలుపు రంగులో ఉండే ఈ పండుతో పుష్కలమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. వీటిని జ్యూస్ రూపంలో నేరుగా కూడా తింటారు. పీచ్ పండులో విటమిన్స్, మినరల్స్, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. పీచ్‌లో ఫైబర్ కంటెంట్ ఎక్కువ మోతాదులో ఉండటం వల్ల అధిక తినాల్సిన కోరిక రాదు. అయితే ఇది జీర్ణ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల జీర్ణ ఆరోగ్యం మెరుగుపడుతుంది.. అంతేకాదు డయేరియా, మలబద్ధక సమస్యలను దరిచేరకుండా చేస్తుంది.. ఆరోగ్యకరమైన పేగు కదలికలకు తోడ్పడుతుంది. బరువు తగ్గాలనుకునే వారికి పిచ్ అద్భుతమైన ఎంపిక అంటున్నారు నిపుణులు. పిచ్ పండులో కేలరీలు తక్కువగా ఉండటం కారణంగా బరువు నియంత్రణలో ఉంచుకొవచ్చు అంటున్నారు నిపుణులు. పోషకాలు పుష్కలంగా ఉంది, ఫైబర్ అధిక మోతాదులో ఉంటుంది. పేగు ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఈ పండు కంటి ఆరోగ్యానికి చాలా మంచిదని నిపుణులు చెబుతున్నారు. పిచ్ పండులో విటమిన్ ఏ తో పాటు బీటా కెరోటీన్ కూడా పుష్కలంగా ఉండటం వల్ల కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది. ఆరోగ్యకరమైన కంటి చూపును మెరుగుపరిచి ఇది క్యాటరాక్ట్ సమస్యలు రాకుండా నివారిస్తుంది. పీచ్ పండు క్యాన్సర్ కణాలు అభివృద్ధికి వ్యతిరేకంగా పనిచేస్తుందని నిపుణులు చెబుతున్నారు ముఖ్యంగా బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా నివారిస్తుంది. ఈ పండు రక్తపోటును, అధిక కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని నివారిస్తుంది. రక్తంలో హిస్టమైన్ ఉత్పత్తిని నిరోధించి, అలెర్జీ లక్షణాలను తగ్గిస్తుంది. అంతేకాదు.. పీచ్ పండుతో అందాన్ని కూడా రెట్టింపు చేసుకోవచ్చు. పండులో విటమిన్ ఎ, సి ఎక్కువగా ఉండటం వల్ల ఈ పండుతో ఫేషియల్ చేయడం వల్ల చర్మం ముడతలు తొలగిపోయి, చర్మ రంధ్రాలలోని మలినాలు తొలగిపోయి ముఖం శుభ్రంగా, మెరుస్తూ ఉంటుంది.

# చక్కని ఆరోగ్యం

## రాత్రిపూట మజ్జిగ తాగితే సన్నబడతారా?



మజ్జిగ అనేది ప్రాచీన కాలం నుంచి ఆరోగ్యానికి మేలు చేసే పానీయంగా ప్రసిద్ధి చెందింది. ఇందులో కాల్షియం, ప్రోటీన్, విటమిన్ B2, B12, అలాగే పొటాషియం, ఫాస్ఫరస్, జింక్, అయోడిన్, ప్రోబయోటిక్స్ వంటి పుష్కలమైన పోషకాలు ఉంటాయి. ఇవన్నీ శరీరానికి అవసరమైన ముఖ్యమైన పోషకాలుగా పరిగణించబడతాయి. ప్రోబయోటిక్స్ పేగుల ఆరోగ్యానికి తోడ్పడతాయి. మజ్జిగలో ఉండే ప్రోబయోటిక్స్ శరీరంలో మంచి బ్యాక్టీరియాను పెంపొందించి, పేగుల ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడతాయి. దీని వల్ల జీర్ణక్రియ మెరుగవుతుంది, ఇన్‌ఫెక్షన్లకు తట్టుకోగల శక్తి పెరుగుతుంది.

మజ్జిగలో ఉన్న కాల్షియం మరియు ప్రోటీన్ ఎముకలకు బలం ఇస్తాయి. దీనివల్ల ఒస్టియోపోరోసిస్ వంటి ఎముకల సమస్యలకు దూరంగా ఉండవచ్చు. మజ్జిగను రోజూ తీసుకోవడం ద్వారా శరీరం మొత్తం ఆరోగ్యంగా ఉంటుంది. పలువురు నిపుణుల అభిప్రాయం ప్రకారం, రాత్రిపూట నిద్రకు ముందు మజ్జిగ తాగడం వల్ల అనేక ప్రయోజనాలు ఉంటాయి. మజ్జిగలో ఉండే ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం శరీరాన్ని రిలాక్స్ చేసి, మంచి నిద్రకు తోడ్పడుతుంది. దీని వల్ల నిద్రలేమి సమస్య తగ్గుతుంది. బరువు తగ్గాలనుకునేవారు రాత్రిపూట మజ్జిగ తీసుకుంటే, దానిలోని ప్రోటీన్ మరియు కాల్షియం వలన ఎక్కువసేపు ఆకలి వేయదు. ఇది రాత్రుళ్లు అనవసరంగా తినకుండా అడ్డుకుంటుంది. అంతేకాదు, మజ్జిగ తాగిన తర్వాత కడుపు నిండినట్టు అనిపిస్తుంది, తద్వారా కలరీలు తగ్గిపోతాయి. వేసవి కాలంలో మజ్జిగ తాగడం శరీరాన్ని చల్లగా ఉంచుతుంది.

ఇది శరీర ఉష్ణోగ్రతను నియంత్రించి, డీహైడ్రేషన్ నుండి రక్షిస్తుంది. వేసవిలో రోజుకు ఒకసారి మజ్జిగ తాగితే, శరీరానికి తడి, తేలికపాటి శక్తి లభిస్తుంది. మజ్జిగలో జీలకర్ర, నల్ల మిరియాలు కలిపి తీసుకుంటే జీర్ణక్రియ బాగా మెరుగవుతుంది. ఇది వాంతులు, అజీర్ణం, గ్యాస్ వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడుతుంది. మెటాబాలిజాన్ని పుంజించటం ద్వారా బరువు తగ్గించడంలో కూడా ఇది ఓ అద్భుతమైన సహాయకారి. రోజూ మజ్జిగను మన ఆహారంలో భాగంగా చేసుకోవడం ద్వారా ఆరోగ్యానికి అనేక లాభాలు పొందవచ్చు. ముఖ్యంగా రాత్రిపూట తగిన మోతాదులో తీసుకుంటే నిద్ర, బరువు తగ్గింపు, జీర్ణక్రియ వంటి విషయాల్లో ఎంతో మేలు జరుగుతుంది. అయితే, ఏ ఆహారాన్ని అయినా పరిమితిగా, సరైన సమయానికి తీసుకోవడమే ఉత్తమం.



## బొప్పాయి గింజలతో ఎన్ని ప్రయోజనాలున్నాయో

బొప్పాయి పండును ఆరోగ్యకరమైన ఫలంగా మనందరం గుర్తించాం. ఇందులో ఫైబర్, విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండటం వల్ల జీర్ణవ్యవస్థకు, చర్మ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. కానీ ఈ పండులోని గింజలు కూడా అదే స్థాయిలో, అంతకంటే ఎక్కువగా ఔషధ గుణాలు కలిగి ఉంటాయి. సాధారణంగా మనం వాటిని వాడకుండా పారేస్తాం, కానీ ఆరోగ్య నిపుణుల చెబుతూనే ఉన్నారు – బొప్పాయి గింజలను కూడా ఆహారంలో భాగంగా వాడితే అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. బొప్పాయి గింజల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఈ ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరిచి, పేగు కదలికలను క్రమబద్ధీకరిస్తుంది. ఇది మలబద్ధకం వంటి సమస్యలను దూరం చేస్తుంది. అలాగే, గింజల్లో ఉండే 'కార్పైన్' అనే పదార్థం పేగుల్లోని బ్యాక్టీరియా, పరాన్నజీవులను చంపి, జీర్ణవ్యవస్థను శుభ్రంగా ఉంచుతుంది. బొప్పాయి గింజల్లోని ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరచి, శరీరంలోని విషపదార్థాలను బయటకు పంపుతుంది. ఇవి శరీరంలో కొవ్వు పేరుకుపోకుండా నిరోధించి, బరువు తగ్గుదలకు సహాయపడతాయి. వీటిలోని ఒలీక్ యాసిడ్ చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బొప్పాయి గింజల్లో పాలిఫెనాల్స్ వంటి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు ఉన్నాయి. ఇవి ఫ్రీ రాడికల్స్ నుండి శరీరాన్ని రక్షించి, క్యాన్సర్ కణాలు పెరగకుండా నిరోధిస్తాయి. ముఖ్యంగా, 'ఐసోథియోసైనేట్' అనే పదార్థం క్యాన్సర్ కణాల అభివృద్ధిని అడ్డుకుంటుంది. కొన్ని అధ్యయనాల ప్రకారం, బొప్పాయి గింజలు కిడ్నీలలో వాపు, ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి వాటి పనితీరును మెరుగుపరుస్తాయి. వీటిలోని యాంటీఆక్సిడెంట్లు కిడ్నీ కణాలకు నష్టం జరగకుండా కాపాడతాయి. అలాగే బొప్పాయి గింజలు డెంగీ వ్యాధిలో తగ్గే ప్లేట్‌లెట్ల సంఖ్యను పెంచడంలో సహాయపడతాయని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఈ గింజలను పొడి చేసి తీసుకుంటే డెంగీ నుండి త్వరగా కోలుకోవచ్చు. వీటితో పాటు, బొప్పాయి గింజలు పీరియడ్స్ నొప్పిని తగ్గించడానికి, కాలేయ సమస్యలను నివారించడానికి, ఫుడ్ పాయిజనింగ్‌కు కారణమయ్యే బ్యాక్టీరియాను నాశనం చేయడానికి కూడా ఉపయోగపడతాయి. వీటిని పొడిగా చేసి సలాడ్లలో లేదా జ్యూస్‌లలో కలుపుకొని తీసుకోవచ్చు. అయితే, ఏవైనా ఆరోగ్య సమస్యలు ఉన్నవారు వీటిని వాడే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. విత్తనాలలోని కొన్ని సమ్మేళనాలు, ఫ్లేవనాయిడ్లు మరియు ఫినోలిక్ ఆమ్లాలు వంటివి కాలేయ ఆరోగ్యం మరియు పనితీరుకు తోడ్పడతాయి. బొప్పాయి గింజలు యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉండే బయోయాక్టివ్ సమ్మేళనాలను కలిగి ఉంటాయి. ఈ సమ్మేళనాలు శరీరంలో మంటను తగ్గించడంలో మరియు తాపజనక పరిస్థితుల నుండి ఉపశమనం కలిగించడంలో సహాయపడతాయి.

## గర్భిణీలు కొబ్బరి నీళ్లు తాగితే..?





గర్భధారణ సమయంలో కొబ్బరి నీళ్లు అమృతంగా పనిచేస్తాయి. గర్భిణీలు డైలీ కొబ్బరి నీళ్లు తాగితే ఎన్నో అనారోగ్య సమస్యలు నయం అవుతాయి. కొబ్బరి నీరు పోషకాల నిల్వ. ఇందులో మెగ్నీషియం, కాల్షియం, విటమిన్లు, ఫైబర్, యాంటీ–ఆక్సిడెంట్లు మొదలైనవి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. దీని వినియోగం తల్లి, గర్భంలో పెరుగుతున్న బిడ్డ ఇద్దరికీ ప్రయోజనకరంగా ఉంటుంది. కొబ్బరి నీటిని తీసుకోవడం వల్ల శిశువుకు అవసరమైన పోషకాలు లభిస్తాయి. గర్భధారణ సమయంలో మహిళలు తరచుగా అనారోగ్యానికి గురవుతారు. వాంతులు మొదలైన సమస్యలతో బాధపడుతుంటారు. ఇలాంటి సమయంలో కొబ్బరి నీరు శరీరానికి బలాన్ని ఇస్తుంది. దీంతో పాటు ఇది మహిళల రోగనిరోధక శక్తిని పెంచుతుంది. అలసట, బలహీనత మొదలైన సమస్యలను తొలగించడంలో సహాయపడుతుంది. గర్భధారణ సమయంలో మహిళల్లో మలబద్ధకం సమస్య చాలా సాధారణం. ప్రతిరోజూ కొబ్బరి నీరు తాగడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు లభిస్తాయి. మలబద్ధకం నుండి ఉపశమనం లభిస్తుంది. కొబ్బరి నీరు మీ జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది. కొబ్బరి నీళ్లు మహిళల శరీరంలో డీహైడ్రేషన్ సమస్యను నివారిస్తుంది. డీహైడ్రేషన్ వల్ల తలతిరుగుడు, తలనొప్పి మొదలైన సమస్యలు వస్తాయి. కొబ్బరి నీళ్లు క్రమం తప్పకుండా తీసుకుంటే ఈ సమస్యలు అదుపులో ఉంటాయి. అలాగే, శరీరం డీటాక్సిఫై అవుతుంది. ఇది మూత్ర నాళాల ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. కడుపులో గ్యాస్, పుల్లని త్రేనుపు, ఆమ్లత్వం మొదలైన సమస్యలు ఉన్న గర్భిణీ స్త్రీలకు కూడా కొబ్బరి నీళ్లు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. ఇది కడుపులో ఆమ్లం ఏర్పడకుండా నిరోధిస్తుంది. మీరు గర్భధారణ సమయంలో రక్తపోటును నియంత్రించాలనుకుంటే, కొబ్బరి నీరు తీసుకోవడం వల్ల మీకు ప్రయోజనం ఉంటుంది. కొబ్బరి నీటిలో పొటాషియం ఉందని, ఇది గర్భధారణ సమయంలో అలసటను తగ్గిస్తుందని మీకు తెలియజేద్దాం.

## నగలు, మఖానా ఏది ఆరోగ్యానికి మేలు?



మనలో చాలా మందికి మఖానాతో రకరకాల వంటకాలు, స్నాక్స్ చేసుకుని ఆరగించడం అలవాటే. అయితే ఇవి రుచికే కాదు ఆరోగ్యానికి కూడా గొప్ప వరం లాంటివని నిపుణులు అంటున్నారు. నిజానికి ఇది పోషకాల నిధి. అందుకే ఆహారంలో వివిధ రకాలుగా తీసుకుంటూ ఉంటారు. కానీ వీటి ధర కాస్త ఎక్కువగానే ఉంటుంది. మఖానా గురించి తెలియని వారుండరు. అదేనండీ తామర గింజలు. వీటితో రకరకాల వంటకాలు, స్నాక్స్ చేసుకుని ఆరగిస్తూ ఉంటారు. అయితే ఇవి రుచికే కాదు ఆరోగ్యానికి కూడా గొప్ప వరం లాంటివని నిపుణులు అంటున్నారు. నిజానికి ఇది పోషకాల నిధి. అందుకే ఆహారంలో వివిధ రకాలుగా తీసుకుంటూ ఉంటారు. కానీ వీటి ధర కాస్త ఎక్కువగానే ఉంటుంది.

అందుకే చాలా మంది వీటిని కొనడానికి కొంచెం సంకోచిస్తూ ఉంటారు. అలాగే శనగలు కూడా ఆరోగ్యానిక ఎంతో మేలు చేస్తాయి. అయితే ఈ రెండింటిలో ఏది ఆరోగ్యానికి మంచిదనే సందేహం చాలా మందికి ఉంటుంది. నిజానికి మఖానా, శనగలు రెండూ ఆరోగ్యానికి ఎంతో సహాయపడతాయి. మఖానాలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇక శనగల్లో మాత్రం ఐరన్ కాస్త ఎక్కువగానే ఉంటుంది. రెండూ ఆరోగ్యానికి మంచివి. చాలా మందికి ఉదయం బ్రేక్ ఫాస్ట్ కింద మఖానాను తీసుకోవడం అలవాటు. దీనితో పాటు రాత్రిపూట నానబెట్టిన శనగలను కూడా ఉదయం అల్పాహారం కోసం తీసుకుంటారు. వేయించిన మఖానా, నానబెట్టిన శనగలు.. ఈ రెండూ ఆరోగ్యానికి మేలు చేసేవే. కానీ ఏది మంచిది అనే ప్రశ్న తలెత్తితే మాత్రం.. శనగలకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వవల్సి ఉంటుంది. నిజానికి.. ఈ రెండూ ఆరోగ్యానికి మంచివే.

కానీ పోషకాలు, ఉపయోగ పద్ధతుల్లో స్వల్ప తేడాలు ఉన్నాయి. వేయించిన మఖానాలో ఫైబర్, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం పుష్కలంగా ఉంటాయి. వీటిని తక్కువ నూనెతో లేదా నూనె లేకుండా వేయించవచ్చు. అంతేకాదు, ఇది సులభంగా జీర్ణమవుతుంది కూడా. బరువు తగ్గాలనుకునే వారికి, డయాబెటిస్ ఉన్నవారికి ఇది మంచి ఎంపిక. ఎందుకంటే ఇందులో కేలరీలు కూడా తక్కువగా ఉంటాయి. ఎక్కువ కాలం కడుపు నిండిన అనుభూతిని ఇస్తుంది. నానబెట్టిన శనగల్లో ప్రోటీన్, ఐరన్, భాస్వరం, ఫైబర్, విటమిన్ B6 వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అంతే కాదు శనగలు శరీరానికి శక్తిని అందిస్తాయి. కండరాలకు పోషణ ఇస్తాయి.

అవి రక్తంలో చక్కెరను నియంత్రించడంలో సహాయపడతాయి. శనగలను నానబెట్టడం వల్ల శరీరంలో పోషకాల శోషణ పెరుగుతుంది. అంతే కాదు, అవి జీర్ణం కావడం కూడా సులభం. జీర్ణ సమస్యలు లేని వారు ఉదయం నానబెట్టిన శనగలను తినవచ్చు, ముఖ్యంగా పిల్లలకు, వృద్ధులకు మంచిది.

## దానిమ్మ రోజూ తింటే ఆరోగ్యానికి మంచిదా..?

దానిమ్మ ఆరోగ్యానికి వరం లాంటిది. ఈ పండును ఆహారంలో చేర్చుకుంటే ఎన్నో అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చు. రక్త లోపం ఉన్నవారికి దానిమ్మ దివ్యఔషధంగా పనిచేస్తుంది. క్యాన్సర్ సహా ఎన్నో వ్యాధులను ఇది నయం చేస్తుంది. దానిమ్మ పండు రుచికరమైనది మాత్రమే కాదు.. ఆరోగ్యానికి కూడా ఒక నిధి లాంటిది. దానిమ్మతో ఎన్నో అనారోగ్య సమస్యలకు చెక్ పెట్టవచ్చు. దానిమ్మలో ఉండే యాంటీఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యానికి ఒక వరం లాంటివి.

అవి ధమనులలో పేరుకుపోయిన చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. ఇది రక్తపోటును నియంత్రణలో ఉంచుతుంది. దానిమ్మను క్రమం తప్పకుండా తినడం వల్ల గుండెపోటు, స్ట్రోక్ వంటి గుండె జబ్బుల ప్రమాదం చాలా వరకు తగ్గుతుంది. దానిమ్మలో కనిపించే పాలీఫెనాల్స్ మెదడుకు చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. అవి మెదడు కణాలను దెబ్బతినకుండా కాపాడతాయి. జ్ఞాపకశక్తిని మెరుగుపరచడంలో సహాయపడతాయి. ముఖ్యంగా వయసు పెరుగుతున్న వారికి, దానిమ్మ వినియోగం అల్జీమర్స్ వంటి వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. అనేక అధ్యయనాలు దానిమ్మలో క్యాన్సర్ నిరోధక లక్షణాలు ఉన్నాయని తెలిపాయి. దానిమ్మలో ఉండే కొన్ని ఎంజైమ్‌లు క్యాన్సర్ కణాల పెరుగుదలను నిరోధించడంలో సహాయపడతాయి. ముఖ్యంగా ప్రోస్టేట్, రొమ్ము క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో దానిమ్మ చాలా ప్రభావవంతంగా పరిగణించబడుతుంది.

దానిమ్మ ఫైబర్ యొక్క అద్భుతమైన మూలం. ఫైబర్ సులభంగా జీర్ణం కావడానికి సహాయపడుతుంది. ఇది మలబద్ధకం వంటి సమస్యలను దూరంగా ఉంచుతుంది. కడుపును ఆరోగ్యంగా ఉంచుతుంది. మీకు ఏవైనా జీర్ణ సమస్యలు ఉంటే, దానిమ్మ తినడం మీకు చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. దానిమ్మ ఐరన్‌కు మంచి మూలం. రక్తహీనత ఉన్నవారికి.. అంటే రక్త లోపం ఉన్నవారికి దానిమ్మ చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

ఇది శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయిని పెంచడంలో సహాయపడుతుంది. బలహీనత, అలసటను తొలగిస్తుంది. దానిమ్మలో విటమిన్–సి, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి చర్మాన్ని ఫ్రీ రాడికల్స్ వల్ల కలిగే నష్టం నుండి రక్షిస్తాయి. దానిమ్మను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల మీ చర్మం యవ్వనంగా, ప్రకాశవంతంగా ఉంటుంది. ఇది ముడతలు, వృద్ధాప్య సంకేతాలను కూడా తగ్గిస్తుంది. మంచి ఆరోగ్య సంరక్షణ మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. మంచి శారీరక, మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి.. తగిన చర్యలు తీసుకోవాలి. ఇది అనేక తీవ్రమైన ఆరోగ్య సమస్యల నుండి కూడా మిమ్మల్ని కాపాడుతుంది.

# అన్నీ ఆయనే... అంతా ఆయనే...

-మొదటిపేజీ తరువాయి

పరిశ్రమలు ఏర్పాటు చేయబోతున్నారో క్లియర్ కట్‌గా చెప్పేశారు. కానీ ఈసారి చంద్రబాబుకు బదులు లోకేశ్ ప్రెస్‌మీట్ పెట్టి..ఏపీ టు తెలంగాణ.. టీడీపీ టు వైసీపీ వయా జనసేన..ఇలా అన్ని అంశాలపై కన్‌ఫ్యూజన్ లేకుండా క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు.సింగపూర్ పర్యటనతో ఏపీకి రూ.45 వేల కోట్ల పెట్టుబడులు రానున్నట్లు చెప్పిన లోకేశ్..జగన్ హయాంలో మధ్య బ్రాండ్ ఆంధ్రప్రదేశ్‌ను పూర్తిగా నాశనం చేశారని ఆరోపించారు. విశాఖను ఐటీ హబ్‌గా డెవలప్ చేయాలనేది తమ ప్లాన్ అని చెప్పుకొచ్చిన ఆయన..ఈ క్రమంలో బనకచర్ల ప్రాజెక్ట్, జగన్ అరెస్ట్ ఇలా అన్ని అంశాలను టచ్ చేస్తూ..లోకేశ్ మాట్లాడిన తీరు ఇప్పుడు చర్చకు దారి తీస్తోంది. ఏ విషయంలోనూ హైరాన పడకుండా చాలా జాగ్రత్తగా మీడియాను అడ్రస్ చేశారు యువనేత.పైగా ప్రభుత్వం తరపున అఫీషియల్ వాయిస్‌గా ఇన్ అండ్ అన్ని టాపిక్స్‌పై ఆన్సర్ చేశారు. సెన్సిటీవ్ ఇష్యూగా ఉన్న బనకచర్లపై ఏపీ సర్కార్ స్టాండ్‌ను చెప్పేశారు లోకేశ్. రాజకీయ ప్రయోజనాల కోసమే బనకచర్లపై రాద్ధాంతం చేస్తున్నారన్న ఆయన.. సముద్రంలోకి వెళ్లే మిగులు జలాలను ఉపయోగించుకుంటే తప్పేంటి? అంటూ ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అనుమతులు తీసుకునే తెలంగాణ ప్రభుత్వం నిర్మించిందా అంటూ కీలక వ్యాఖ్యలు చేసి..బీఆర్ఎస్ లీడర్లు ప్రెస్‌మీట్ పెట్టేలా చేశారు. జగన్



అరెస్ట్ ఉంటుందా అంటూ మీడియా ప్రశ్నిస్తే కూడా అరెస్ట్ ఉంటుందని కానీ..అరెస్ట్ చేయమని కాని చెప్పకుండా చట్టం తన పని తాను చేసుకుంటూపోతుందని చెప్పుకొచ్చారు. టీడీపీలోకి అయినా..ఆ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చినా ఫ్యూచర్ లీడర్ లోకేశే. ఈ విషయంలో అందరికీ క్లారిటీ ఉంది. అందుకే ఇప్పటికే సొంత పార్టీ నేతలు ఆయన డిప్యూటీ సీఎం అని, సీఎం అని ఎలివేషన్ ఇస్తున్నారు. బీజేపీ పెద్దలు కూడా ప్రయారిటీ ఇస్తున్నారు. అయినా లోకేశ్ అవసరం లేని హడావుడి చేయట్లేదు. అలా అని మంత్రులు, వారి అనుచరుల తీరుతో ప్రభుత్వానికి బ్యాడ్ నేమ్ వచ్చేలా బిహేవ్ చేస్తే లైట్ తీసుకోవడం లేదు. ఇటు ప్రభుత్వంలో..అటు పార్టీ పరంగా తన అవసరం ఉన్న దగ్గర అన్నీ తానై మాట్లాడుతున్నారు. నిధుల కోసం కేంద్ర పెద్దలను కలిసి విజ్ఞప్తులు చేస్తూ వస్తున్నారు.మంగళగిరి ఎమ్మెల్యే. ప్రభుత్వంలో కీలక శాఖకు మంత్రి. అక్కడి వరకే పరిమితం కావడం లేదు మినిస్టర్ నారా లోకేశ్. అలా అని మిగతా మంత్రుల శాఖల్లో వేలు పెట్టడం లేదు. డామినేషన్ చూపించట్లేదు. హడావుడి, హంగామా అసలే లేదు. ఆ మధ్య ఢిల్లీ వెళ్లి వరుస పెట్టి కేంద్రమంత్రులను కలిసి రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. నిధులు, పెట్టుబడుల కోసం ఏపీ ప్రభుత్వం తరఫున ప్రయత్నాలు చేస్తున్నారు లోకేశ్. బీజేపీ పెద్దలు, కేంద్ర మంత్రులు కూడా చంద్రబాబు వారసుడిగా, ఏపీ మంత్రిగా లోకేశ్ మంచి ప్రయారిటీ ఇస్తుండటం ఆసక్తికరంగా మారింది.ప్రధాని మోదీ విశాఖ పర్యటనలోనూ లోకేశ్‌తో సెపరేటుగా మాట్లాడారు. ఢిల్లీకి వచ్చి తనను కలవాలంటూ అపాయింట్‌మెంట్ కూడా ఇచ్చారు. తాజా ప్రెస్‌మీట్‌తో మరోసారి లోకేశ్ తన మార్క్ చూపించారు. ఏపీ ప్రభుత్వం తరఫున కీలక అంశాలపై చంద్రబాబు తప్ప ఎవరు మాట్లాడినా..ప్రభుత్వం స్టాండ్ ఏంటో అంత క్లారిటీ ఉండకపోవచ్చు. బట్ లోకేశ్ కామెంట్స్‌తో కాళేశ్వరం టు బనకచర్లతో..వైసీపీకి సంబంధించిన అంశాలపై కూడా క్లారిటీ ఇచ్చేశారు. దీంతో చంద్రబాబు తర్వాత లోకేశ్..ఇక పార్టీలో ప్రభుత్వంలో అంతా చిన్నబాబే అంటూ మరోసారి ప్రచారం

# షర్మిళకు చెక్
# ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్స్

**విజయవాడ :** ఏపీ పై కాంగ్రెస్ హై కమాండ్ దృష్టి పెట్టిందా? రాష్ట్రంలో పార్టీని గాడిలో పెట్టే ప్రయత్నం జరుగుతోందా? షర్మిలను ముందు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని చావు దెబ్బ తీయాలని భావిస్తున్నారా? వైసీపీని బలహీనపరిచి ఆ స్థానంలోకి రావాలని కాంగ్రెస్ చూస్తోందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా అలానే ఉన్నాయి. ఇకనుంచి సీనియర్ల సేవలను వినియోగించుకుని పార్టీని బలోపేతం చేయాలని వైసిపి హై కమాండ్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే పార్టీకి ఇద్దరు వర్కింగ్ ప్రెసిడెంట్లు రావడంతో పాటు ఓ పాతికమంది సీనియర్లతో జంబో కమిటీని ఏర్పాటు చేశారు. షర్మిల సేవలను విస్తృతంగా వాడుకోవడం ద్వారా.. ఆమెను ఈ నాలుగేళ్ల పాటు ప్రజల్లో ఉంచడం ద్వారా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయాలన్న ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ ఉంది. తద్వారా ఏపీలో కాంగ్రెస్ బలం పెంచాలని భావిస్తోంది.ఎన్నికలకు ముందు పిసిసి చీఫ్‌గా బాధ్యతలు స్వీకరించారు షర్మిల. ఆమె సీనియర్లను కలుపుకొని వెళ్లడం లేదన్న విమర్శ ఉంది. అదే సమయంలో సీనియర్లు సైతం ఆమెకు సహకారం అందించడం లేదన్న ఆరోపణ కూడా ఉంది. అందుకే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నాయకత్వం ఏపీ విషయంలో ఒక నిర్ణయానికి వచ్చింది. పిసిసి చీఫ్ గా షర్మిలను కొనసాగిస్తూనే.. వర్కింగ్ ప్రెసిడెంట్గా కేంద్ర మాజీ మంత్రి జెడి శీలం, మాజీ ఎమ్మెల్యే మస్తాన్ వలీలను నియమిస్తూ కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ ఉత్తర్వులు జారీ చేసింది. మరోవైపు ఓ 25 మందితో కూడిన పొలిటికల్ అడ్వైజరీ కమిటీని కూడా నియమించింది కాంగ్రెస్. వారిని కలుపుకొని ముందుకెళ్లాలని పిసిసి చీఫ్ నకు ఆదేశించింది హై కమాండ్.కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీలో ఓ 25 మందికి చోటు దక్కింది. ఈ కమిటీకి చైర్మన్గా రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్చార్జ్ మాణికం ఠాగూర్ ఉంటారు.



పిసిసి అధ్యక్షురాలు షర్మిల, పిసిసి మాజీ చీఫ్ రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు, కేంద్ర మాజీ మంత్రులు పల్లంరాజు, చింతా మోహన్, జెడి శీలం, కిల్లి కృపారాణి వంటి వారికి చోటు కల్పించారు. వీరితో పాటు కేవీపీ రామచంద్రరావు, జిబి హర్ష కుమార్, తులసి రెడ్డి వంటి సీనియర్లు కూడా ఈ కమిటీలో ఉంటారు. షర్మిలను ముందు పెట్టి పార్టీని నడిపించే బాధ్యత వీరికి అప్పగించనున్నారు. ఇకనుంచి కాంగ్రెస్ పార్టీలో విధానపరమైన నిర్ణయాలు ఈ కమిటీ తీసుకొనుంది.షర్మిల నాయకత్వ బాధ్యతలు మారుస్తారని అంతా ప్రచారం నడిచింది. అయితే అందులో ఎంత మాత్రం నిజం లేదని తేలిపోయింది. మొన్నటి ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓడిపోయింది. అయితే ఆ పార్టీ నుంచి చాలా మంది నేతలు బయటకు వెళ్లిపోయారు. అవకాశం లేని చాలా మంది నేతలు అదే పార్టీలో కొనసాగుతున్నారు. వారంతా సైలెంట్ గా ఉన్నారు. అందుకే షర్మిల కు సహకారం అందించి పార్టీని బలోపేతం చేస్తే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు.. ప్రత్యామ్నాయంగా కాంగ్రెస్ వైపు చూస్తారన్నది ఒక అంచనా. అందుకే ఉత్తరాంధ్రకు చెందిన ఓ మాజీ మంత్రి, రాయలసీమ ప్రాంతానికి చెందిన ఓ బలమైన వ్యక్తిని పార్టీలోకి రప్పించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నట్లు సమాచారం. అయితే రాష్ట్రవ్యాప్తంగా వైసీపీలో ఉన్న బలమైన నేతలు కొంతమందిని కాంగ్రెస్‌లోకి రప్పించగలిగితే మాత్రం.. ఆ పార్టీకి పూర్వ వైభవం రావడం ఖాయం. కానీ ఆ ప్రయత్నాలు ఎంతవరకు వర్కౌట్ అవుతాయో చూడాలి.

# డ్రోన్స్ సాయంతో ట్రాఫిక్ కంట్రోల్

**విజయవాడ :** విజయవాడ ట్రాఫిక్ పోలీస్ శాఖ టెక్నాలజీని వినియోగించడంలో మరో దశలోకి ప్రవేశించింది. ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హరీష్ కుమార్ గుప్తా నగర ట్రాఫిక్ విభాగానికి ఆధునిక పరికరాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన 14 డ్రోన్లు, 350 బ్యాటన్ లైట్లు, 720 పోలీస్ క్యాప్స్ అధికారికంగా అందజేశారు. తర్వాత 40 కొత్త ట్రాఫిక్ పాట్రోల్ వాహనాలకు పచ్చజెండా ఊపి సేవలోకి ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా డీజీపీ గుప్తా మాట్లాడుతూ, విజయవాడ ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ, హెల్మెట్ డ్రైవ్స్, శాంతి భద్రతల పరిరక్షణలో అత్యుత్తమంగా పనిచేస్తున్నారని ప్రశంసించారు. ట్రాఫిక్ సిబ్బంది ఎండ, వర్షం, కాలుష్యానికి లోనై సమర్పణతో పనిచేస్తున్న తత్వాన్ని గుర్తించి, వారి సేవలను ప్రశంసించాల్సిందే అన్నారు. ట్రాఫిక్ నియంత్రణలో టెక్నాలజీ ప్రాముఖ్యత.. విజయవాడ పోలీసులు ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ రాష్ట్రానికి ఆదర్శంగా నిలుస్తున్నారని, నేర నిరోధంలో, ట్రాఫిక్ నియంత్రణలో టెక్నాలజీ ప్రాముఖ్యత పెరిగిందన్నారు. ఆయన డ్రోన్ల పనితీరును స్వయంగా తనిఖీ చేశారు. విజయవాడ నగరం ఇప్పటికే “ఆస్ట్రామ్” అనే ఎఆర్ ఆధారిత వ్యవస్థను విజయవంతంగా ప్రయోగించిందని, విశాఖపట్నంలో జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా దాన్ని వినియోగించారని వివరించారు. ఈ విజయవంతమైన మోడల్‌ను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు డీజీపీ స్పష్టం చేశారు. విజయవాడ తరహా ఇతర నగరాల్లోనూ త్వరలో.. ప్రతి పోలీస్ స్టేషన్‌లో



కనీసం ఒక డ్రోన్ ఉండేలా చర్యలు తీసుకున్నామని, అత్యవసర పరిస్థితుల్లో వీటిని నిఘా, రక్షణకోసం వినియోగిస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా కమిషనర్ ఎస్.వి. రాజశేఖర్ బాబు తెలిపారు. సీసీటీవీలు, డ్రోన్లు, ఇతర ఆధునిక పరికరాలను విరాళంగా అందించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. టెక్నాలజీ ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలు, నేరగాళ్లను వేగంగా గుర్తించగలు గుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీస్ శాఖకు సంబంధించిన దృక్పథం మారిందని, ప్రజల భద్రతకు టెక్నాలజీ సహకారంతో మరింత సమర్థవంతంగా స్పందించగలుగుతున్నామని అధికారులు పేర్కొన్నారు. విజయవాడ తరహా మోడల్‌ను రాష్ట్రంలోని ఇతర నగరాల్లోనూ త్వరలో అమలు చేయనున్నట్టు తెలుస్తోంది.

## వైసీపీకి, వైఎస్సార్‌కు సంబంధం లేదు..

-మొదటిపేజీ తరువాయి

జీవితాన్ని ప్రజల కోసమే త్యాగం చేసిన ప్రజా నాయకుడని కీర్తించారు. తెలుగు ప్రజల గుండెల్లో ఆయనది చెరగని ముద్ర అని తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో ఈ దేశానికి దిశా నిర్దేశం వైఎస్సార్ అని పేర్కొన్నారు. ప్రజాక్షేమమే పరమావధిగా చివరి దాకా పరితపించిన గొప్ప వ్యక్తి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని చెప్పుకొచ్చారు. ఇంతటి ప్రజాభిమానం కలిగిన గొప్పనాయకుడిని నీచ రాజకీయాలు చేసే వారితో కలిపి ఆపాదిస్తారా.. అని షర్మిలా మండిపడ్డారు.ఆయన విగ్రహాల మీద కక్ష రాజకీయాలు చేస్తారా అని ప్రశ్నించారు. నందిగామ గాంధీ సెంటర్‌లో మహానేత వైఎస్సార్ విగ్రహాన్ని తొలగించడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చర్యను ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో మహానేత వైఎస్సార్ మరణం తర్వాత నాటి ప్రభుత్వం అక్కడ విగ్రహాన్ని ఏర్పాటు చేసిందని షర్మిలా గుర్తు చేశారు. వైఎస్సార్ విగ్రహం చుట్టూ వైసీపీ అక్రమంగా వేసుకున్న సెట్టింగులు తొలగించుకోమని సూచించారు. కానీ ఇదే సాకుగా చూపి వైఎస్సార్ విగ్రహాల మీద చేయివేస్తే.. చూస్తూ ఊరుకునేది లేదని ఆమె హెచ్చరించారు. వైసీపీకి వైఎస్సార్ విగ్రహాలకు సంబంధం లేదని స్పష్టం చేశారు. తొలగించిన చోట వెంటనే వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని తిరిగి ఏర్పాటు చేయాలని.. కూటమి ప్రభుత్వాన్ని షర్మిలా డిమాండ్ చేశారు.

## మాజీ సైనికుడి భూ వివాదంపై విచారణ జరిపించండి

-మొదటిపేజీ తరువాయి



స్వాధీనం వంటి వివాదాస్పద ఘటనల పట్ల తీవ్ర ఆందోళన చెందిన విషయాన్ని లేఖలో రాశాను. మీడియా ద్వారా ఈ వ్యవహారాలు ప్రస్తుతం మీ దృష్టికీ వచ్చాయి. వాటిలో కొన్ని ముఖ్యమైన ఆధారాలనూ ఈ లేఖకు జత చేశాను. ఆయా భూములు స్వాధీనపరచడం, రిజిస్ట్రేషన్ ప్రక్రియలు, సీనియర్ అధికారులు, రాజకీయ నేతల ప్రమేయం వంటి అంశాల్లో తీవ్ర ఆవేదన చెందుతున్నారు. ముఖ్యంగా అయ్యన్నపాత్రుడు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. రెవెన్యూ శాఖలో ముఖ్య కార్యదర్శి స్థాయిలోనూ ఇందులో ప్రమేయం ఉందన్న ఆరోపణలు వెలువడుతున్నాయి. టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు కూడా ఈ విషయంపై న్యాయ విచారణ అవసరమని స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ఈ వ్యవహారంపై తక్షణ చర్యలు తీసుకుని, నిష్పక్షపాతమైన విచారణ ద్వారా వాస్తవాలను వెలికి తీయాలి. ప్రజల్లో పరిపాలనపై విశ్వాసం పునరుద్ధరించడానికి కఠిన నిర్ణయాలు తీసుకోవాలి. భూ కబ్జాదారులు, తప్పు చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలి’ అని ఆ లేఖలో బొత్స కోరారు.

## ఆ ఐదుగురిపైనే భారమంతా

-మొదటిపేజీ తరువాయి

ఆ జిల్లాల్లో పార్టీ బాధ్యతలను అధ్యక్షుడితో కలిసి పర్యవేక్షించాల్సి ఉంటుంది. ఇప్పటికే రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడిగా తూర్పుగోదావరి జిల్లాకు చెందిన జక్కంపూడి రాజా కొనసాగుతున్నారు. ఈయన మాజీ ఎమ్మెల్యే కూడా.

అన్నం రెడ్డి అదీప్ రాజుకు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి బాధ్యతలు అప్పగించారు.

కారుమూరి సునీల్ కుమార్ కు కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల బాధ్యతలు అప్పగించారు. పేర్ని కిట్టుకు కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల బాధ్యతలు ఇచ్చారు. భూమన అభినయ రెడ్డికి ప్రకాశం, నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల బాధ్యతలు ఇచ్చారు. బైరెడ్డి సిద్ధార్థ రెడ్డికి వైయస్సార్ కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం, సత్యసాయి జిల్లాల బాధ్యతలను కేటాయించారు

# వైజాగ్‌లో పేకాట క్వీన్స్

**విశాఖపట్టణం :** కాలం మారిపోయింది. ఎన్నో రకాల రుగ్మతలు సమాజాన్ని పట్టిపీడిస్తున్నాయి. ముఖ్యంగా మానవ తప్పిదాలు పెరుగుతున్నాయి. జూదమాటలతో పాటు వ్యసనాల బారిన ఎక్కువ మంది పడుతున్నారు. అయితే ఇప్పుడు మహిళలు కూడా వ్యసనాల బారిన పడుతుండడం ఆందోళన కలిగిస్తోంది. విశాఖపట్నంలోజూదం ఆడుతూ ఆరుగురు మహిళలు పోలీసులకు పట్టుబడటం విశేషం. ఇప్పటివరకు పురుషులే జూద మాటలు ఆడడం చూస్తుంటాం. కానీ ఇప్పుడు మహిళలు సైతం అనుసరించడం ఆందోళన కలిగిస్తోంది. ఇందుకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ఓ భర్త, ఇంట్లో భార్య రోజూ బయటకు వెళ్లి రావడాన్ని గమనిస్తూ, పేకాట ఆడుతోందని అనుమానంతో పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. మొదట్లో స్థానిక పోలీసు స్టేషన్లో అతని ఫిర్యాదును పట్టించుకోకపోయినా, పైఅధికారి స్థాయిలో చెప్పడంతో వ్యవహారం ఊహించని మలుపు తిరిగింది. చివరకు పోలీసుల దాడిలో అసలు గుట్టు వెలుగులోకి వచ్చింది. పట్టుబడిన వారు ఎవరూ ఊహించని విధంగా మహిళలు కావటం, అంతా ఒకే ప్రాంతంలో కూర్చుని పేకాట ఆడుతుండటం స్థానికులను ఆశ్చర్యకితులను చేసింది. గుట్టు చప్పుడు కాకుండా? గుట్టు రట్టు విశాఖలోని ఒక నివాస భవనం పేకాట ‘అడ్డా’గా మారింది. నిత్యం పేకాట ఆడుతున్న ఆరుగురు మహిళలు లలిత నగర్ ప్రాంతంలోని ఓ ఇంట్లో రొటీన్‌గా జూదంలో మునిగిపోయారు. అయితే మామూలుగా ఎవరికీ అనుమానం రాకుండా వ్యవహరిస్తూ వస్తుండగా, భర్త తన భార్యపై పెట్టిన అనుమానం పోలీసులకు ఫిర్యాదుగా మారింది. టాస్క్ ఫోర్స్ రంగంలోకి.. ఆరుగురు మహిళలు అదుపులోకి భర్త ఫిర్యాదు తర్వాత నగరంలోని టాస్క్ ఫోర్స్ పోలీసులు సీక్రెట్‌గా సమాచారం సేకరించి, లలిత నగర్‌లో ఆ ఇంటిపై దాడి చేశారు. సరిగ్గా అందరూ ఆటలో ఉండగా.. పోలీసులు అక్కడికి చేరుకొని ఆరుగురు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.22,000 నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు, దర్యాప్తు టాస్క్ ఫోర్స్ పోలీసులు ఇప్పటివరకు ఆ మహిళల వివరాలు సేకరించి, స్థానిక పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. అంతే కాకుండా, ఈ గృహం ఎవరిది? ఇలాంటివే ఇంకెన్ని ఉన్నాయన్న కోణంలో దర్యాప్తు ప్రారంభించారు. పట్టుబడిన మహిళలు సంతానంతో ఉన్న గృహిణులు కావటం, ఆర్థిక అవసరాలు లేదా మోజు కారణంగా ఇలా జరిగిందా అన్నదానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఇంటి తలుపులు మూసుకుని.. పేకాటలో మునిగిన రాణులు ఈ ఘటన వెలుగులోకి రావడంతో ఆ ప్రాంత ప్రజలలో ఆందోళన నెలకొంది. ఇక్కడ ఇలాంటి పనులు జరుగుతున్నాయనేది ఊహించలేదు.. గృహిణులు ఇలాంటివి చేస్తే పిల్లలకు ఏం బుద్ధి వస్తుంది? అంటూ కొంతమంది స్థానికులు మాట్లాడారు. ఇక పట్టుబడిన మహిళల కుటుంబ సభ్యులు మాత్రం మౌనమే వహిస్తున్నారు. ఆడవాళ్లు ఇలాంటివి చేస్తే కుటుంబం నాశనం అవుతుందని కొంతమంది వ్యాఖ్యానిస్తున్నారు. విశాఖపట్నం లలితా నగర్ ప్రాంతంలో ఓ ఇంట్లో మహిళలు గుట్టుచప్పుడు కాకుండా పేకాట ఆడుతున్నారని పోలీసులకు సమాచారం అందింది. వెంటనే నాలుగో పట్టణం పోలీసులు రంగంలోకి దిగారు. టాస్క్ ఫోర్స్ పోలీసులతో కలిసి దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఆరుగురు మహిళలను అదుపులోకి తీసుకున్నారు. వారి దగ్గర నుంచి 22వేల రూపాయలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. స్థానికంగా ఈ ఘటన కలకలం రేపింది. అయితే ఈ మహిళలు తరచూ వారి ఇళ్లలో పేకాట ఆడుతున్నట్లు తెలుస్తోంది. ఓ అజ్ఞాత వ్యక్తి పోలీసులకు సమాచారం ఇవ్వగా.. వారు రంగంలోకి దిగి అరెస్టు చేసినట్లు ప్రచారం జరుగుతోంది.అయితే ఈ ఆరుగురు మహిళల్లో ఓ మహిళ భర్త గతంలోనే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఎటువంటి చర్యలు లేకపోవడంతో నేరుగా పోలీసు ఉన్నతాధికారికి ఫిర్యాదు చేయగా.. వారు యాక్షన్ లోకి దిగినట్లు సమాచారం. లలితా నగర్ ప్రాంతంలో ఒక భవనంలో మినీ పేకాట క్లబ్ నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ప్రతిరోజు ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అక్కడ నిత్యం మహిళలు కనిపిస్తుంటారు. గతంలో ఓసారి మహిళలు పేకాడుతూ పట్టుపడగా పోలీసులు కౌన్సిలింగ్ నిర్వహించి విడిచి పెట్టారట. ఇప్పుడు నేరుగా కుటుంబ సభ్యుడే ఫిర్యాదు చేయడంతో.. నేరుగా పోలీసులు రంగంలోకి దిగారు. మహిళలను అరెస్టు చేశారు. అయితే పేకాట ఆడుతూ మహిళలు పట్టుబడడం విశాఖలో మాత్రం సంచలనంగా మారింది.